THE ANDHRA PATRIKA -MADRAS.

సేవాగ్రామములో గ్రామవిశ్వవిద్యాలయానికి ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం —4 వ పేజీ

ఆంధ్రపత్రిక

పెర్షియానుంచి బ్రిటిష్ కార్యాలయ ఉద్యోగుల నిష్క్రమణ —2 వ పేజీ

Regd No M, 1118 సంపుటం 39 సంచిక 211 FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO సోమవారం 3-11-1952 వెల 1 అణా. హోలీ 0-1-2.

నాన్‌డెల్టా భూములను సర్ ఛార్జినుండి మినహాయించాలి

అనుకూల నిర్ణయానికి పాకిస్థాన్ ఎత్తులు

ఆంగ్లోఅమెరికన్ పథకాన్నిగూర్చి కాశ్మీర్ రాజకీయవర్గాల విమర్శ

శ్రీనగర్, నవంబరు 1 కాశ్మీర్‌లో శాంతిభద్రతల రక్షణ నిమిత్తం ఎంతసైన్యం వుండాలో నిర్ణయించే అధికారాన్ని భద్రతాసంఘానికి దత్తంచేయాలన్న ఉద్దేశంతో అంగ్లో అమెరికన్ వర్గంవారు తయారుచేసిన పథకాన్ని ఇప్పటి రాజకీయవర్గాలవారు తీవ్రంగా విమర్శిస్తున్నారు

ఇందులో పాకిస్తాన్ చేయవున్నట్లూ, అది తన ఒత్తిడిఎత్తులతో సమితి తనకు అనుకూలమైన విధానాన్ని అనుసరించడానికి తొందర పెడుతున్నట్లుగూడా వీరు అనుమానిస్తున్నారు ఇక సమితి ఈ ఎత్తు గడలకులొంగి, పైవిధమైన పథకానికి తలఒగ్గితే, తనధర్మాన్ని తానే విస్మరించినదౌతుందని వీరు స్పష్టంచేస్తున్నారు సమితి ఈ పథకానికి అంగీకరించడం కాశ్మీర్ ప్రజల స్వయం నిర్ణయాధికారాన్ని కాదనడం ఇట్టి పథకాన్ని కాశ్మీర్ ప్రజ ప్రతిఘటిస్తుంది అని ఈ రాజకీయవర్గాలవారు స్పష్టంచేస్తున్నారు.

ఈ విషయాన్నిగూర్చి కాశ్మీర్ రాజ్యాంగపరిషత్తు ఆమోదించిన తీర్మానానికి విరుద్ధంగావుండే ఎట్టి నిర్ణయాన్ని గాని కాశ్మీరీలు ఆమోదించరు అని వీరు చెబుతున్నారు

మాగాణి భూములకు సర్ ఛార్జి కనీస ప్రమాణాన్ని రు. 250 కు పెంచవలెను

చెన్నరాష్ట్ర రైతుసభలో ఓమందూరి రామస్వామిరెడ్డి సూచన

మదరాసు, నవంబరు 2 "వ్యవసాయ పరిశ్రమ పునరుజ్జీవనం పొందాలంటె ప్రభుత్వంవారు విధించదలచిన ల్యాండ్ సర్‌ఛార్జినుండి నాన్ డెల్టాప్రాంతాలను మినహాయించాలనీ, డెల్టాజిల్లాలలోకూడ మినహాయింపు పరిమితిని రు 250 ల ల్యాండ్ రెవిన్యూవరకు పెంచాలనీ దానిలో ఇరిగేషన్ సెస్సూ, ఇతరసెస్సులు కలపకూడదనీ లేదా భూమిమీద ఒకేచోట పన్ను వేసి దరిమిలా తిరువాన్కూరు రాష్ట్రములోవలె క్రమాభివృద్ధి ఆదాయపువన్నును ప్రవేశపెట్టాలి" అని శ్రీ ఒమందూరు పెదరామస్వామిరెడ్డియార్ ఇవ్వాళ ఉదయం చంగల్పట్ జిల్లా మింజూర్‌లో చెన్నరాష్ట్ర రైతు మహాసభను ప్రారంభిస్తూ సూచించారు

మహాసభకు తమిళనాడు అగ్రికల్చరల్ అసోసియేషన్ ప్రసిడెంటు శ్రీ బి సి సుబ్బయ్యగౌండర్ అధ్యక్షత వహించారు శ్రీ కె భాష్యంగారు జాతీయ పతాకోత్సవం జరిపారు ఈ సందర్భమున వ్యవసాయశాఖవారు ఏర్పాటుచేసిన ప్రదర్శనమును వ్యవసాయమంత్రి శ్రీ ఆర్ నాగన్‌గౌడ ప్రారంభించారు

మహాసభకు హాజరైనవారిలో శ్రీయన్. జి రంగా, శ్రీమతి భారతి రంగ, శ్రీయం మునిరెడ్డి యం ఎల్. ఎ శ్రీ పి తిమ్మారెడ్డి, శ్రీ నీరుకొండ రామారావు ప్రభృతి ప్రముఖులున్నారు

ఆహ్వానసంఘంవారు అధ్యక్షుని, సభా ప్రారంభకులను గ్రామపౌరులు మేరవద్ద స్వాగతమిచ్చి 24 జతల ఎద్దు కట్టిన చక్కగ అలంకరించబడిన బండిమీద మేళతాళములతో ఊరేగింపుగ తీసుకొనివచ్చారు

ప్రార్థనానంతరం జాతీయ పతాకోత్సవముజరిపిన శ్రీ కె భాష్యంగారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంవారి ఆర్థికదృష్ట్యా ఒకసంవత్సరం వరకు సర్‌చార్జి విధింపుకు రైతులు అంగీకరించాలనీ తరువాత శ్రీయుతులు రామస్వామిరెడ్డి, రంగా మొదలయిన సమర్థులతోకూడిన కమిటీ చేత అందుకు సంబంధించిన యావద్విషయములను పరిశీలింపచేయవచ్చని సూచించారు

"సర్‌చార్జి విధింపు మమ్ములను ఆందోళనపరుస్తూ వుండవచ్చును ప్రభుత్వం రైతుల పరిస్థితిని అభివృద్ధి చేయుటకు చేయగలిగినదంతా చేస్తున్నది గ్రామజీవితం ఆకర్షణీయమగుటకు ఉత్పత్తి అధికమవుటకు పించన్ దాట్లు గ్రామాలకు వెళ్లి నివాసంగవుండి డబ్బును అధికోత్పత్తికి వినియోగించేటట్లు చూడాలి" అని కూడ శ్రీ కె భాష్యం సూచించారు

ఆహ్వానసంఘ అధ్యక్షుడు శ్రీ ఎ పార్థసారథి మొగలియార్ స్వాగతమిస్తూ ఎన్నో చిక్కులున్నా కాంగ్రెసు ప్రభుత్వాలు అభివృద్ధి కొరకు శాయశక్తుల కృషి చేస్తున్నాయనీ ప్రభుత్వం రైతులకు లాభించే తుంగభద్ర, భవానీ మనిముత్తార్ లాంటి ప్రాజెక్టులను నిర్మిస్తోందన్నారు

"అయితే రాష్ట్ర ప్రజలు దుర్భిక్షంతో బాధపడుతున్న కాలములో ప్రభుత్వం రైతాంగముమీద పన్నే ల్యాండ్ సర్‌ఛార్జి గాంటి పన్నులు వేయ సంకల్పించటం సహేతుకమా? అన్యాయం 1944-45 లో ఇనకం

(2 వ పేజి చూడుడు)

తుపానులో రెండు పడవలు మునిగి 60 మంది మరణము

రంగూను, నవంబరు 1 60 మంది ప్రయాణీకులతో ఉన్న రెండు చిన్న నావలు గత వారంలో తుపానువల్ల మునిగిపోయినాయి పగిలిపోయిన ఆ నావల శకలాలు మన్న సర్వవారం వాడురంగూనుకు 60 మైళ్ళదూరంలో కనుపించాయి

రాజస్థాన్ కొత్త మంత్రి వర్గం

జయపూరు, నవంబరు 1 జయనారాయణవ్యాస్ నాయకత్వాన ఏర్పడిన రాజస్థాన్ కొత్తి మంత్రివర్గం నేడు ప్రమాణాన్ని స్వీకరించింది తికారామ్ వాలివాల్ ఉపముఖ్య మంత్రిగా ఉంటారు

భారత సరిహద్దు గ్రామంపై పాక్ పోలీసు కాల్పులు

బాంబులు తుపాకుల ప్రయోగం : భారత పోలీసుల ఎదురుదెబ్బ

అమృతసర్, నవంబరు 1 భారత-పాకిస్థాన్ సరిహద్దులోని చాయోక్ అనే ఒక భారతగ్రామం ఇవాళరాత్రి పాకిస్థాన్ సాయుధ పోలీసుల ప్రమేయంతోపైన కాల్పులకు గురియైనట్లు తెలిసింది ఈ కాల్పులలో పాక్ పోలీసులు చేతి బాంబులూ, తుపాకులూ, రివాల్వర్లూ వాడినట్లు చెప్పబడుతున్నది

పాకిస్థాన్ పోలీసులు ఇవాళ మధ్యాహ్నం డాయోక్—రాజపుటానా సరిహద్దులోని పంజాబు సాయుధ సరిహద్దు పోలీసుల పై కారణంలేకుండా కాల్పులు జరిపినట్లు ఇక్కడిపోలీసు కార్యాలయానికి వచ్చిన వార్తలు తెలుపుచున్నవి

వెంటనే భారతపోలీసులు కాల్పులకు చర్యలకుదిగి ఎదురుకాల్పులు సాగించారు సహాయ పోలీసు దళాలు కాల్పుల రంగానికి తక్షణం పంపబడినాయి

చనిపోయిన వారి యొక్కగాని, గాయపడ్డవారియొక్కగాని సంఖ్యలు ఇంకా తెలియలేదు

గత (అక్టోబరు) 23 తేదీనాడు కూడ ఇదే డాయోక్‌లో ఇదేవిధంగానే పాకిస్థాన్ పోలీసులు ఒకానొక పంజాబు ఇరిగేషన్ పార్టీపై కాల్పులు జరిపారు

ఇకముందు ఇంటి కాల్పులు జరగకుండుటకు లాహోరు పినియరు పోలీసు సూపరింటెండెంటు మియాన్ సజీముద్దీను గారు మొన్న గురువారం నాడు జరిగిన లాహోరు - అమృతసర్ పోలీసు పెద్దలసభలో హామీ యిచ్చినట్లు తెలిసింది

తూర్పు ఆఫ్రికా పరిస్థితులు

విచారణ సంఘానికి అధ్యక్షుడుగా సర్ హ్యూడౌనియామకం

లండన్, అక్టోబరు 31 తూర్పు ఆఫ్రికాకు బ్రిటిష్ ప్రభుత్వం పంపనున్న రాయల్ కమీషన్‌కు సర్ హ్యూడౌనియా, సింగు బీహార్ రాష్ట్రాల మాజీ గవర్నరు అధ్యక్షుడుగా నియమించబడినట్లు, బ్రిటిష్ వలసశాఖా కార్యదర్శి అలివర్ లిటిల్టన్ నేటి రాత్రి ప్రకటించారు

"మౌమౌ" జాతీయోద్యమమే

దౌర్జన్యవాదంకాదని నైజీరియా నాయకుని ఉద్ఘాటన

బొంబాయి, నవంబర్ 1. "కెన్యాలో ఉన్న మౌమౌ ఉద్యమం దౌర్జన్యవాదంకాదు అది జాతీయోద్యమమే" అని నైజీరియా (పశ్చిమఆఫ్రికా) రాజకీయ నాయకుడు డా॥ అకినోవ్ మజాకేడిక్కుడ విలేఖరులతో మాట్లాడుతూ చెప్పడం జరిగింది

ఈయన పశ్చిమనైజీరియా శాసనసభసభ్యుడు భారతదేశంలో వ్యవసాయం, ప్రకృతిసంపదల వినియోగం, స్థానిక పరిపాలనలనుగురించి పరిశీలించే నిమిత్తం తమ ప్రభుత్వపు మంత్రులిద్దరు పర్యటన చేయటానికి కావలసిన ఏర్పాట్లను చేసేనిమిత్తం ఆయన ఇక్కడకువచ్చారు

"మౌ మౌ ఉద్యమంపట్ల మాకు సంపూర్ణ సానుభూతిఉన్నది నైజీరియాలో ప్రజలు పశ్చిమప్రాంతానికి వచ్చిన కొత్తరాజ్యాంగంతో తృప్తి చెందలేదు ఆర్థిక, రాజకీయాభివృద్ధికి కృషిచేస్తున్నారు" అని ఆయన విశదీకరించారు

పాకిస్తాన్, సెంట్రల్‌జోన్ క్రికెట్ పోటీ

నాగపూరు, నవంబరు 2 ఇవాళ, టీ విరామసమయానికి, సెంట్రల్ జోన్ జట్టు, రెండవ ఇన్నింగ్సులో 1 వికెట్ నష్టానికి 55 పరుగులు చేశారు. పాకిస్థాన్ జట్టు రెండవ ఇన్నింగ్సులో 5 వికెట్లకు 275 పరుగులుచేసి, డిక్లేరు చేశారు మధ్యాహ్న విరామసమయం అనంతరం గంట పదినిముషాల ఆడియీ ప్రకటన చేశారు. కర్దీద్ అహమ్మద్ అవుటుకాలేదు కాస్టాకర్దారు అవుటు కాలేదు ఇద్దరూ పరుగులు శతమానం దాటాయి.

పాకిస్థాన్ మొదటి ఇన్నింగ్సు	356
రెండవ ఇన్నింగ్సు	275
సెంట్రల్ జోన్ మొదటిఇన్నింగ్సు	271

ప్యాస్‌పోర్టు నిబంధనల మార్పు

ఉభయదేశాల మైనారటీ మంత్రుల హామీ

కలకత్తా, అక్టోబరు 31 ఉభయ బెంగాలుల సరిహద్దు జిల్లాలలో పాకిస్థాన్ ఇండియా మైనారటీ మంత్రుల పర్యటనం సమాప్తమైంది ఈ పర్యటన పూర్తి అయినతరువాత ఉభయులు సమష్టిగా ఒక ప్రకటన చేస్తూ ప్యాస్‌పోర్టు - వీజానిబంధనలకు, ప్యాస్‌పోర్టు విభాగానికి సంబంధించిన కార్యపద్ధతులకు అవసరమైన మార్పులను తమ ప్రభుత్వాలకు సూచిస్తామని హామీ యిచ్చారు పర్యటనకు పూర్వము అక్టోబరు 24 తేదీన ఉభయ దేశాల మైనారటీ మంత్రులు ఢాకాలో సమావేశమై వుండిరని పాఠకులకు తెలిసివున్నది ప్రకటనలో ఈ క్రిందివిధంగా వున్నది.—

"ఉభయ దేశములయందలి అల్ప సంఖ్యాకవర్గాలు తమ యిబ్బందులను మాకు తెలిపారు ప్రతి క్రియలుగూడా సూచించారు వీటిని మే మిద్దరము శ్రద్ధగా విచారిస్తున్నాము"

ఆసియా ట్రేడ్ యూనియన్ కళాశాల

కలకత్తా, నవంబరు 1 అంతర్జాతీయ [illegible] కలకత్తాలో నవంబరు 5 వ తేదీనుంచి ఆసియా ట్రేడ్ యూనియన్ కళాశాలను సమర్థ నిర్వాహకులు వచ్చేజనవరిలో మధ్యప్రాచ్యానికిగాను గోల్డుకోస్టులో ఆఫ్రికాలో ఇంకో కళాశాలను స్థాపిస్తారు

ఈ కళాశాలల్లో ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్నిగూర్చి శిక్షణ ఇస్తారు. ఇది మూడు నెలల కోర్సు తదనంతరం 30 మందికి శిక్షణ ఇచ్చే ఏర్పాట్లు ప్రస్తుతం జరిగాయి

కలకత్తా కళాశాలలో మొదట 30 మందికి శిక్షణఇస్తారు. ఇందులో 18 మంది భారతదేశంవారు తొమ్మిదుగురు, మలయావారు ఇద్దరు హాంకాంగువారు ఇద్దరు, జపానునుంచి ఒకవ్యక్తి, పాకిస్తాన్‌నుంచి నల్గురు వీరు శిక్షణపొందుతారు

ట్యూనీషియాకు సంపూర్ణ స్వాతంత్ర్యం ఇవ్వాలని సమితికి ఆరబ్-ఏషియన్ తీర్మానం

న్యూయార్క్, నవంబరు 1 ట్యూనీషియాకు నిర్నిబంధమైన స్వాతంత్ర్యాన్ని సత్వరం ప్రసాదించాలని కోరుతూ సమితిలో ప్రతిపాదించడానికి ఆరబ్-ఏషియన్ వర్గంవారు ఒక తీర్మానాన్ని రచిస్తున్నట్లు నియోదస్తూర్ పార్టీ కార్యదర్శి సాలాబేయా పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ కేంద్ర ఆహారమంత్రి కిద్వాయ్ స్పష్టంచేసారు

ఇప్పుడు ఏ ప్రాంతాల్లో అయితే ఆహారధాన్యాలమీద కంట్రోళ్లు రద్దు అవుతాయో, ఆ ప్రాంతాలన్నింటిలోను ధరల నిలువుదలలు, నిల్వల స్వాధీనం ఉత్తర్వు వెల్లించ బడుతుందని గూడా ఆయన విశదం చేసారు

కేంద్ర ఆహారమంత్రి కిద్వాయి నేడు యు పి ముఖ్యమంత్రి పండిత పంత్‌తోను, ఆహారమంత్రి శ్రీ సి బి గుప్తాతోను చర్చలు జరిపారు

ఇవ్వాళ కాన్‌పూరులో జరిగిన పంచదార పాంతికుల వార్షిక సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ఆహారమంత్రి పంచదార ధరను తగ్గించవలసి వున్న అవసరాన్నిగూర్చి గూడా ఒక హెచ్చరిక చేశారు పంచదార మిల్లువారు ప్రజలకు సేవచెయడం అంశే, పంచదార ధరను తగ్గించడమే అందుకు మార్గం అని ఆయన అన్నారు

ఆహారం పుష్కలంగా వుందిగాబట్టి ధరలు తగ్గాలి

కేంద్రఆహార మంత్రి రఫీ అహ్మద్‌కిద్వాయ్ ప్రకటన

లక్నో నవంబరు 1 దేశంలో ఆహారం పుష్కలంగా వుందిగాబట్టి ఆహార ధాన్యాల ధరలు తగ్గవలసి వున్నాయని నేడిచ్చిన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ కేంద్ర ఆహారమంత్రి కిద్వాయ్ స్పష్టంచేసారు

ఇప్పుడు ఏ ప్రాంతాల్లో అయితే ఆహారధాన్యాలమీద కంట్రోళ్లు రద్దు అవుతాయో, ఆ ప్రాంతాలన్నింటిలోను ధరల నిలువుదలలు, నిల్వల స్వాధీనం ఉత్తర్వు వెల్లించ బడుతుందని గూడా ఆయన విశదం చేసారు

కేంద్ర ఆహారమంత్రి కిద్వాయి నేడు యు పి ముఖ్యమంత్రి పండిత పంత్‌తోను, ఆహారమంత్రి శ్రీ సి బి గుప్తాతోను చర్చలు జరిపారు

ఇవ్వాళ కాన్‌పూరులో జరిగిన పంచదార పాంతికుల వార్షిక సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ఆహారమంత్రి పంచదార ధర తగ్గించవలసి వున్న అవసరాన్నిగూర్చి గూడా ఒక హెచ్చరిక చేశారు పంచదార మిల్లువారు ప్రజలకు సేవచెయడం అంశే, పంచదార ధరను తగ్గించడమే అందుకు మార్గం అని ఆయన అన్నారు

ఇంఫాలులో నూనె

పెద్దఎత్తున దొరుకుతుందని నమ్మకంలేదు

న్యూఢిల్లీ, నవంబరు 1 నుశిల్పూరు సంస్థాన ముఖ్యపట్టణం అయిన ఇంఫాలులో నూనె దొరుకుతుందెమో నని భారత ప్రభుత్వ భూగర్భపరిశోధన శాఖ పరిశీలిస్తున్నది కాని నూరు అంతి ఆకాజనకరంగా లేదు ఇంఫాలు నూనె దొరికే ప్రాంతంలో ఉన్నా, అక్కడ ఎక్కువగానో ఉండవచ్చును గాని పెద్దఎత్తున నూనె దొరుకుతుందని నాకు భావించటంలేదు.

సూడానీస్ స్వాతంత్ర్యపక్షంతో ఈజిప్టు ప్రభుత్వ వప్పందం

ఈజిప్ట్‌తో ఏకంకావాలని కోరే సూడాన్ పక్షాల సమ్మేళన

కెయిరో, నవంబరు 1 ఈజిప్టు ప్రభుత్వం గత బుధవారంనాడు ఉమ్మానపక్షంతో (సూడాన్ స్వాతంత్ర్యవక్షం) చర్చలు జరిపి వారితో ఒక వప్పందంచేసుకున్నది ఈజిప్టు ప్రధాని, ఆర్థికం విదేశాంగమంత్రి అయిన జనరల్ నగీబ్ ఈ వప్పందాన్నిగూర్చి రేపుబ్రిటిష్‌రాయబారి సర్ రాల్ఫ్ స్టీవెన్సన్‌కు వివరించి చెప్తారు

ఇది యిలావుండగా ఈ జిప్టుతో కలిసిపోవాలని కోరే సూడానీస్ పక్షాలన్నీ ఏకమవడానికి గతరాత్రి నిశ్చయించాయి యూనియనిస్టు పార్టీలలో అవగా అధికగా వారి, పట్టభద్రుల కాంగ్రెసు సూడాన్ కాంగ్రెసులలో యెర్పడిన విభేదాలను తొలగించడానికి ఈజిప్టు ప్రధాని జనరల్ నగీబ్ సూడానీస్ ప్రతినిధులు చేసిన కృషి ఫలితంగా ఈనిర్ణయం జరిగింది అందరు కలసి ఒకేపక్షం యేర్పడ నిశ్చయించినట్లు నేడు ప్రకటన వెలువడింది ఈమూడుపార్టీల నాయకులు, ప్రతినిధులు ఒక పత్రంలో సంతకాలు చేసి మూడుపక్షాల వారితో కూడిన ఒక ఉపసంఘానికి అందజేశారు కొత్తపార్టీ మూలసిద్ధాంతాలను ఈ ఉపసంఘం నిర్ణయిస్తుంది కార్యవర్గాన్ని సామాన్య సభ్యుల సంఘం ఎన్నుకుంటుంది ఈ ఉపసంఘం తీర్మానాలన్నిటిని శిరసావహింపమని మూడుపార్టీల నాయకులు అంగీకరించారు, వాటిని గౌరవించి, అమలుచేస్తామని వారు చెప్పారు ఈత్రిపక్ష ఉపసంఘము డాక్టరీ అహమ్మద్, ఇస్మాయిల్ ఖిదర్ అహమ్మద్, హర్‌దానీహంజా గారలతో కూడి వున్నది

జాతీయ - సోషలిస్టు నాయకుని విడుదల

కెయిరో, నవంబరు 1 ఇట్లు తగల జెట్టాల్సిందని రొమ్ము చెయాల్సిందని జనవరి 26 న నగరవాసులను ప్రోత్సహించాడనే ఆరోపణపై నిర్బంధంలో వున్న జాతీయ సోషలిస్టు నాయకులు అహమ్మద్ హుస్సేన్‌ను, ఇంకా 5 గురిని విడుదల చేయ ఉన్నతాధికారులతో కూడిన మిలిటరీ కోర్టు నిశ్చయించింది చెరసాలలో వుండగా ఉపవాస దీక్ష చూచిన అహమ్మద్ హుస్సేను యిప్పుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఆతని కేసు నవంబరు 26 కు వాయిదాపడింది

యూడాన్ భవిష్యత్తు నిర్ణయానికి 3 సం॥ గడువు

ఖార్టూం, అక్టోబర్ 31 సుడాన్ స్వతంత్రంగా ఉండటమో, లేక ఈజిప్టుతో కలవటమో నిర్ణయించుకు నేందుకు ముందు సంయుక్త ప్రతినిధి సంఘ ఆధ్వర్యాన ఇవ్వబడే స్వపరిపాలనకు మూడు సం॥ ల గడువు ఇవ్వవలసిందనీ, ఈ లోపల అధికారం సుడానీలకు అప్పగించబడుతుందనీ ఈజిప్టు-సుడాన్ ఒప్పందం నిర్దేశించినట్లు ఇక్కడ భావించ బడుతున్నది

ఈ ఒప్పందాన్నుసరించి గవర్నర్ జనరలు 1899 ఒప్పందంలో పేర్కొనినట్లుగా (బ్రిటన్, ఈజిప్టుల ద్వంద్వ అధ్యక్షత్వ ప్రతిపత్తి) నియమించటం జరుగుతుందనీ, ఇద్దరు సుడానీలు, ఒక ఈజిప్టువారు, ఒక బ్రిటిష్ వ్యక్తి, ఒక లిబ్రల్ ప్రతినిధి ఉండే కమిషనుకు గవర్నర్ జనరల్ బాటుకు ప్రతిపాదించే అధికారం ఇవ్వబడుతుందని తెలుస్తున్నది

సిరియా సైనికాధికారికి ఈజిప్ట్ ఆహ్వానం

కెయిరో, నవంబరు 1 సిరియా సైనికాధికారులలో ప్రధానాధికారి కర్నల్ అబిద్ షిషాక్, ఈజిప్టు ప్రధాని జనరల్ నజీబ్ ఆహ్వానించగా [illegible] వస్తానన్నారు అయితే ఎప్పుడు వస్తాడో తేది ఇంకా నిర్ణయం కాలేదు.

సమితి కార్యాలయము నుండి ముగ్గురు అమెరికన్ల బర్తర్పు

కమ్యూనిస్టులతోసంబంధమున్న అనుమానము

ఐక్యరాజ్యసమితి, నవంబరు 1 ఐక్యరాజ్యసమితి కార్యాలయంలో పనిచేస్తున్న ముగ్గురు అమెరికన్ అధికారులను సమితి ప్రధానకార్యదర్శి అయిన ట్రిగ్వీలీ బర్తర్పు చేశాడు

కమ్యూనిస్టులతో ఎంతో ఉద్యోగుల సంబంధాలకారణములను గూర్చి అమెరికన్ ప్రభుత్వము యిటీవల జరిపిన పరిశీలన సందర్భమున ఈ ముగురిని సమితి కార్యదర్శి బర్తర్పుచేశాడని నేడు యిక్కడ ప్రకటన జరిగింది ఈ అధికారులలో యిద్దరు ఆర్థిక శాఖలోను మూడవఅతను సాంకేతికసహాయ నిర్వహణ శాఖలోను పనిచేస్తూ వుండేరి కమ్యూనిస్టు కార్యకలాపాలపట్ల విచారణచేసిన అమెరికన్ సెనేటు ఉపసంఘము మొదట వాస్తవమివ్వ ఈ ముగ్గురూ నిరాకరించారు.

ఉత్తరప్రదేశ్‌లో ఇంగ్లీషుకు స్వస్తి

అధికారభాషగా ఉర్దూ

లక్నో, అక్టోబరు 31 ఉత్తర ప్రదేశ్ అంతటా [illegible] ఇంగ్లీషు స్థానాన్ని [illegible] అధికారభాషగా [illegible] అమలు [illegible] అయింది. ఈ తీర్మానం ప్రదేశ్ గవర్నరు [illegible] నేడు ఈ ప్రకటన జరిగింది.

భారత సరిహద్దు గ్రామంపై పాక్ పోలీసు కాల్పులు

బాంబులు తుపాకుల ప్రయోగం : భారత పోలీసుల ఎదురుదెబ్బ

అమృతసర్, నవంబరు 1 భారత-పాకిస్థాన్ సరిహద్దులోని చాయోక్ అనే ఒక భారతగ్రామం ఇవాళరాత్రి పాకిస్థాన్ సాయుధ పోలీసుల ప్రమేయంతోపైన కాల్పులకు గురియైనట్లు తెలిసింది ఈ కాల్పులలో పాక్ పోలీసులు చేతి బాంబులూ, తుపాకులూ, రివాల్వర్లూ వాడినట్లు చెప్పబడుతున్నది

పాకిస్థాన్ పోలీసులు ఇవాళ మధ్యాహ్నం డాయోక్—రాజపుటానా సరిహద్దులోని పంజాబు సాయుధ సరిహద్దు పోలీసుల పై కారణంలేకుండా కాల్పులు జరిపినట్లు ఇక్కడిపోలీసు కార్యాలయానికి వచ్చిన వార్తలు తెలుపుచున్నవి

వెంటనే భారతపోలీసులు కాల్పులకు చర్యలకుదిగి ఎదురుకాల్పులు సాగించారు సహాయ పోలీసు దళాలు కాల్పుల రంగానికి తక్షణం పంపబడినాయి

చనిపోయిన వారి యొక్కగాని, గాయపడ్డవారియొక్కగాని సంఖ్యలు ఇంకా తెలియలేదు

గత (అక్టోబరు) 23 తేదీనాడు కూడ ఇదే డాయోక్‌లో ఇదేవిధంగానే పాకిస్థాన్ పోలీసులు ఒకానొక పంజాబు ఇరిగేషన్ పార్టీపై కాల్పులు జరిపారు

ఇకముందు ఇంటి కాల్పులు జరగకుండుటకు లాహోరు పినియరు పోలీసు సూపరింటెండెంటు మియాన్ సజీముద్దీను గారు మొన్న గురువారం నాడు జరిగిన లాహోరు - అమృతసర్ పోలీసు పెద్దలసభలో హామీ యిచ్చినట్లు తెలిసింది

ద.ఆ. జాతిభేద వాదాలకు కామన్ వెల్తులో మూడురాజ్యాల మద్దతు

సోమవారం సమితి రాజకీయసంఘంలో ఇండియా తీర్మానంపై చర్చలు ప్రారంభం

యునైటెడ్ నేషన్స్, నవంబరు 1 దా॥ ఆ॥ భారతీయుల సమస్యనుగూర్చి సమితి రాజకీయసంఘంలో సోమవారంనాడు ప్రారంభమయి ఒకవారం రోజులపాటు జరగవచ్చునని తెలుస్తున్నది

ఇండియా ఈ సందర్భంలో ప్రతిపాదించబోతున్న తీర్మానం సమష్టిగా ఆస్ట్రేలియా, బర్మా, ఈజిప్టు, ఇండోనేషియా, ఇరాన్, ఇరాక్, లెబనాన్, పాకిస్థాన్, ఫిలిప్పైనులు, సౌదీ అరేబియా, సిరియా, యేమన్ లతరఫున ప్రతిపాదితమౌతుంది ఆరబ్ ఏషియా వర్గం ఈ తీర్మానాన్ని బలపరుస్తుంది అంతేగాక, ఈ రాజ్యాలన్నీ ఈ చర్చల్లో పాల్గొంటాయి

దక్షిణ ఆఫ్రికాసమితికి ఈ విషయమై కలుగజేసుకొనే అధికారం లేదని వాదిస్తున్నాది ఈ వాదాన్ని బ్రిటన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండు, ఫ్రాన్సు, బెల్జియంలు బలపరుస్తున్నాయి

దా॥ ఆ॥ భారతీయుల సమస్యను పరిష్కరించడానికి సమితి ఒక నైతికసంఘాన్ని నియమించడం మంచిదని భారతీయ జనంపట్ల జాతిభేద శాసనాలను అనువర్తింపజేయడాన్ని మానుకోవలసిందని ఈ తీర్మానంలో ఇండియా కోరనున్నట్లు తెలుస్తున్నది

డర్బాన్ నగరసంఘం అనుశాసనాన్ని ఉల్లంఘించడానికి నేటాల్ కాంగ్రెసు నిర్ణయం

డర్బాన్ నవంబరు 1 పట్టణంలో సభలను నిషేధిస్తూ డర్బాన్‌నగర సంఘంవారు విధించినదని నేధాన్ని ఉల్లంఘించడానికి నేటాల్ ఇండియన్ కాంగ్రెస్ వారు నిశ్చయించుకున్నారు

మేయరు అనుమతిలేకుండా నగరంలో ఎట్టిసభ జరిపేందుకు వీలులేదని నగరసంఘం జారీచేసిన ఈ శాసనం ఎంతవరకు చట్టసమ్మతమైనదో తేలుసుకోడానికి తాము ఈ పనిచేస్తున్నట్లు వీరు నేడొక ప్రకటనచేశారు

ఈ నగరసంఘం పూర్వం ఒక అనుశాసనంద్వారా తనకు ఇష్ట నిషేధోత్తర్వులు జారీచేసే అధికారాన్ని సంక్రమింపజేసుకుంది అయితే అప్పీలుకోర్టువారు ఇది చట్టవిరుద్ధంగా వున్నదని తీర్పుచెప్పారు ఈ కొత్త అనుశాసనం అతీర్పుతిర్వాతి వలువడింది.

ప. బెంగాలు అసెంబ్లీకి రేణుకారే ఎన్నిక

కాంగ్రెసు విజయం

కలకత్తా, నవంబరు 1 పశ్చిమ బెంగాలు, కొందికీక పునరావాస మంత్రి శ్రీ రేణుకారే రాష్ట్రీయ అసెంబ్లీకి ఎన్నిక అయినట్లు ప్రకటింపబడినది ఆమెకు వ్యతిరేకంగా పోటీచేసిన స్వతంత్ర అభ్యర్థి అతులకుమార్ ఉపసంహరించుకున్నారు సాయిర్ అనే ఆయన రాజీనామా ఇవ్వటంవలె ఈ ఎన్నికలలో పార్లమెంటుకు నిలబడి, హిందూ మహాసభ అభ్యర్థి ఎన్ సి చటర్జీచేత ఓడింపబడినది అయినా ఈమెను ముఖ్యమంత్రి బి సి రాయిగారు మంత్రివర్గంలోకి తీసుకున్నారు.

ఒకపర్వత క్రమణకు కొరియాలో 19 రోజుల యుద్ధం

సేవూల్, నవంబరు 1. మధ్యరంగంలో మిలిటరీ దృష్ట్యా చాలా కీలకమైన ప్రదేశంలో వున్న ఒక పర్వతాన్నుంచి కమ్యూనిస్టు చైనా సైన్యాలను పారద్రోలడానికి ఐక్యరాజ్య సైన్యాలు నేటి రాత్రంతా తీవ్ర ప్రయత్నించాయి, కొరియ కమ్యూనిస్టు సైన్యాల ధాటియొందు ఐక్యరాజ్య సైన్యాల ఎదురుదాడి విఫలమై పోయింది

పర్వత శిఖరాన కమ్యూనిస్టులు మోహరించిన శత్రువులపై ఫిరంగి షెల్ - బాంబుల వరంతరం ధారగా బాంబులు కురిసినాయి ఈ పర్వతం కోసం ఇప్పటికి 19 రోజుల్నుంచి పోరాటం జరుగుతుంది, ఒకవైపు అది కమ్యూనిస్టుల వశం అవుతుంది, మరొకవైపు దానిని ఐక్యరాజ్యసైన్యాలు ఆక్రమించుకుంటాయి. ఇప్పటికి రెండు రాత్రులుగా ఈ పర్వతం కమ్యూనిస్టుల ఆక్రమణ క్రిందవుంది. క్రిందటి వెలలో కమ్యూనిస్టు సైనిక శ్రేణిలో మిత్రరాజ్య సైన్యాలు 2 మైళ్ల మేర లోపలికి కొట్టాయి ఈ పర్వతం ఆగండిలో ఒక కీలకమైన స్థావరంలోవుంది ఈ చుట్టుప్రక్కలవున్న నేవర్ స్పర్స్, స్పైక్ స్పర్ రిడ్జ్ అనే మరికొంత ప్రదేశాలలో కూడా పోరాహోరీగా పోరాటం జరుగుతోంది ఉదయాన్న మిత్రరాజ్య విమానాలు శత్రుస్థావరాలపై బాంబులు వేశాయి

పాన్ మున జాన్‌కు దక్షిణంగా శాఖాన్‌పది తటాన వున్న ఒక కొండమీదనుంచి ఐక్యరాజ్య సైన్యాలు కమ్యూనిస్టులను తరిమి వేశాయి, ఈ సంఘర్షణలో 500 మంది కమ్యూనిస్టులు క్షతగాత్రులైనట్లు తెలుస్తున్నది.

భారతదేశ పిల్లుల దిగుమతిపై నిషేధం

పాకిస్తాను ఇంకా నిర్ణయించలేదట

న్యూఢిల్లీ, నవంబరు 1. భారతదేశ ఫిలిముల దిగుమతి చేసే విషయంలో పాకిస్తాను ఇంతవరకు ఏవిధమైన నిర్ణయం తీసుకోలేదని ఒకఅధికార ప్రముఖుడు ఇక్కడ తెలియజేశాడు

టూరింగు సినిమాలు

మద్రాసు, నవంబరు 1 మద్రాస్ ప్రభుత్వంవారు యీ విధంగా ప్రకటిస్తున్నారు "1952 జూన్ 19-వ తేదీన జారీఅయిన ఉత్తర్వును సవరిస్తూ, గ్రామం, పంచాయతీ లేదా పట్టణం, లేదా మద్రాసునగరంలోని శాశ్వత సినిమాహాలుకు ఒకమైలు దూరంలో టూరింగు సినిమాలను నడపకూడదని ప్రభుత్వం ఉత్తర్వుచేసింది అయితే, యీ ఉత్తర్వు జారీఅయిన తేదీనాటికి లైసెన్సులుపొందిన టూరింగు సినిమాలకు, ఆ లైసెన్సుకాలం పూర్తిఅయ్యేవరకూ ఈ ఉత్తర్వు వర్తించదు పాత ఉత్తర్వులప్రకారం 50,000 జనాభాకు తక్కువగల గ్రామం, పంచాయతీ లేదా పట్టణంలోని శాశ్వత సినిమాహాలుకు ఒకమైలు దూరంలోనూ 50000 జనాభా అంతకుమించిన జనాభాగల పట్టణంలోని శాశ్వత సినిమాహాలుకు అర్ధమైలు దూరంలోను టూరింగు సినిమాలను నడపకూడదు పాత ఉత్తర్వులో పేర్కొన్న దూరంవల్ల కొన్ని కేసులలో ఇబ్బందులు కలుగుతున్నవని ప్రభుత్వానికి తెలియరావడంవల్ల ఈ చక్రపాయం చేయవలసి వచ్చింది

సముద్రతీరాన ఫిరంగికొప్పులు

1949 "సీవార్డు ఆర్టిలరీ ప్రాక్టీసు అక్టు" 3 వ సెక్షను, 2-వ సబ్ సెక్షను కింద 1958 ఫిబ్రవరి 16 వ తేదీనుంచి 19-వ తేదీవరకు దిగువ పేర్కొన్న ప్రాంతాల్లో ఫిరంగికొప్పుల అభ్యాసానికి అనుమతిస్తూ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది

పడకోళ్లిమీడు సముద్రతీరంలో పైన పేర్కొన్న తేదీలలో ఉదయం 7 గంటలు మొదలు మధ్యాహ్నం 1 గంట వరకూ 500 మొదలు 12,000 గజాల దూరంలో సముద్రం మీదకు ఈ ఫిరంగి కొప్పులు జరుగుతుంది పైన పేర్కొన్న తేదీలలో, నిర్ణీత సమయాలలో ఫిరంగికొప్పులుజరిగే ప్రదేశంలోనికి ప్రవేశించేవారికి రూ 20 లు జరిమానా లేక 15 రోజులపాటు కారాగార శిక్ష విధించబడుతుంది

గోవధ నిషేధానితి

శ్రీ శ్రీ ప్రకాశ్ సూచన

మద్రాసు, నవంబరు 1 గోసంరక్షణ సమితి గోపాష్టమి ఉత్సవాలకు నిన్న సాయంత్రం అధ్యక్షత వహిస్తూ మద్రాసు గవర్నరు శ్రీ ప్రకాశగారు గోవధను నిషేధించడానికి కొత్తగా శాసనం తీసుకురావాలనడానికి బదులు ప్రజాభిప్రాయాన్ని అందుకు అనుగుణంగా తిప్పాలన్నారు న్యా॥ పి రోజగోపాలన్‌గారు గవర్నరుగారికి స్వాగతమిచ్చారు గవర్నరుగారి కిష్టురాలైన శ్రీమతి సుధావతి గోపూజ చేశారు

గవర్నరుగారు 46 ఏండ్లుగా ఈ సంస్థ చేస్తున్న సేవను ప్రశంసిస్తూ 15 లక్షలమంది జనాభాఉన్న పట్టణంలో 806 పశువులను గూర్చి ఇక్కడ శ్రద్ధ వహిస్తున్నారంటే జరుగుతున్న కృషి చాలదని బోధపడుతోందన్నారు వట్టిపోయిన ఆవులను వదిలించుకోవడానికి గాక, వాటిని రక్షిస్తూ కొంతవాటిచేత పని చేయించుకోవాలని, వదిలించుకుంటే చివరకవి భక్ష్యశాలకే చేరగల మని అన్నారు పాలను కల్తీచెయ్యకుండా ఉండటం, గోవులను రక్షించడం ప్రభుత్వ శాసనాలకన్న ప్రజల అప్రమత్తతవల్ల అధికంగా సాధించవచ్చునన్నారు, మూ 12,000 లు విరాళాలు సభలో సంఘానికి ప్రకటించబడినవి అభినందనాలతో సభ ముగిసింది

అఖిలభారత సహకార దినోత్సవం

మద్రాసు, నవంబరు 2 అఖిలభారత సహకార దినోత్సవం, 60 వ అంతర్జాతీయ సహకార దినోత్సవం నిన్న సాయంత్రం మద్రాసు సహకార బ్యాంకు భవనంలో మంత్రి పట్టాభిరామారావుగారి అధ్యక్షతను జరిగింది అభివృద్ధిశాఖ కార్యదర్శి లక్ష్మీప్రభువు మాట్లాడుతూ వ్యవసాయోత్పత్తికి ఈ ఉద్యమం ఇతోధికంగా తోడ్పడాలన్నారు మద్రాసు రాష్ట్ర సహకార యూనియన్ కార్యదర్శి ఐ నరశింహన్‌గారు సందేశాలను చదివారు రభారు సహకారోద్యమంలో విశ్వాసాన్ని పునరుచ్చరణ చేశారు

మంత్రి పట్టాభిరామారావుగారు చెన్నరాష్ట్రంలో సహకారోద్యమం కర్తిశేషులు వేమవరపు రామదాసుపంతులు నాటులింగంచెట్టివంటి వారివల్ల వృద్ధిపొందినదనీ, ఈ రంగంలో ఉద్యోగులకు, ఉద్యోగేతరులకు ఉన్న సహకార ప్రశస్తి ప్రభుత్వమనీ, మద్రాసు ప్రభుత్వం తమ సహకార శాఖను గుర్తుచేసుకొని గర్వించుకోదగునని అన్నారు

ప్రెస్ కమీషన్

న్యూఢిల్లీ, నవంబరు 1 సమీక్షలను నిర్వహించడానికి వ్యవధిని పొడిగించవలసి అనేకమంది అంగీకారం తెలిపి కనూపను వ్యవధిని నవంబరు 30 ఇచ్చింది.

పెర్షియానుంచి బ్రిటిష్ రాయబార కార్యాలయోద్యోగుల నిష్క్రమణ

పెర్షియాలోని బ్రిటిష్‌ప్రజలను ఏవిధంగాను ఇబ్బంది పెట్టమని మొసాదిక్ హామీ

టెహరాన్, నవంబరు 1 బ్రిటిషు ప్రభుత్వంతో రాయబార సంబంధాలు తెంచుకున్న సందర్భంలో ఇరాక్ ప్రధానమంత్రి మొసాదిక్ టెహరాన్‌లోని బ్రిటిషు రాయబారి జార్జి మిడిల్టన్‌ద్వారా బ్రిటిషుప్రజలకు ప్రత్యేకించి ఒక సందేశాన్ని అందజేయాలని ఉద్దేశించినట్లూ, కాని మిడిల్టన్ ఆ సందేశాన్ని స్వీకరించడానికి నిరాకరించినట్లున్నూ ఇరాక్ విదేశాంగ మంత్రి హుస్సేన్ ఫతేమీ ఈ వేళ యిక్కడ వెల్లడిచేశాడు బ్రిటిషు రాయబార కార్యాలయాన్ని మూసివేసిన తర్వాత, ఇరాన్‌లోని బ్రిటిషు వాస్తవ్యులకు, వర్తకులకేమి తదితరులకేమి వృత్తి వ్యాపారాదులకు ఎట్టిఆటంకాలు గాని కల్పించబడవని ఇరాక్ ప్రధానమంత్రి పూర్వోక్త సందేశంలో బ్రిటిషు ప్రజలకు హామీ యిచ్చినట్లు ఫతేమీ తెలియజేశాడు

బ్రిటిషు ప్రభుత్వంతో తాము ఏ పరిష్కారులలో రాయబార సంబంధాలు తెగ తెంపులు చేసుకోవలసి వచ్చిందో వివరిస్తూ మొసాదిక్ ఆ సందేశంలో ఇలా వ్రాశాడట

ఆంగ్లో-పెర్షియన్ ఆయిల్ కంపెనీకి పెర్షియా ప్రభుత్వానికి మధ్య వచ్చిన తగాదాను పెర్షియా బ్రిటిషు ప్రభుత్వాలకువచ్చిన తగాదా క్రింద చూపించి, బ్రిటిషు దానిని పెద్దచేసింది పూర్తిగా పెద్దచేయటంమాత్రమే కాదు, పెర్షియా కోర్టులలో పరిష్కారం కావలసిన ఈ తగాదాను అంతర్జాతీయ న్యాయస్థానం లోను భద్రతామండలిలోను విచారణకు పెట్టింది ఇందుకు తోడు పెర్షియా ప్రభుత్వాన్ని తన పెట్రోలును విదేశాలకు అమ్ముకోనివ్వకుండా చేసే స్టెర్లింగు బాకీలు తీర్చమంటే తీర్చక, బ్రిటిషు ప్రభుత్వం ఎన్ని తిప్పలు పెట్టాలో అన్నీ పెట్టింది పెర్షియా ప్రభుత్వం ఒక వంక సామరస్యంగా రాయబారాల ద్వారా ఈ సమస్యను పరిష్కరించుకోవాలని చూస్తుంటే, ఆంగ్లో-పెర్షియా ఆయిల్ కంపెనీ బ్రిటిష్ ప్రభుత్వం అంటిచూసుకొని బెదిరింపులకు బిభీషికలకు దిగటమేకాక గాయబారాలకు అడుగడుగునా ఆటంకాలు కల్పిస్తూ వచ్చింది

పిటి అన్నిటి ఫలితంగా పెర్షియా బ్రిటన్‌తో రాయబార సంబంధాలు తెంచుకోవడం తప్పనిసరి అయింది పెర్షియన్ ప్రజలలో కలిగిన చైతన్యాన్ని గుర్తించి యేమి, స్వతిహా ధర్మబుద్ధి కగటంవల్ల నేమి, లేదా అంతర్జాతీయ రాజకీయ పరిణామాల ప్రభావ్ ఫలితంగా ఏమి బ్రిటన్ ముందు ముందు తన వైఖరిని మార్చుకోవటం తటస్థిస్తే, అప్పుడు పెర్షియా ప్రభుత్వం బ్రిటన్‌తో తిరిగి రాయబార సంబంధాలను నెలకొల్పు కోవడానికి ప్రయత్నిస్తుంది అంతవరకు పరిస్థితులను యీలాగే వదిలి చేయక తప్పదు"

ఈ సందేశపాఠాన్ని ప్రకటించిన అనంతరం, విదేశాంగమంత్రి ఫతేమీ లండన్‌లోని పెర్షియన్ సొసైటీని రద్దు చేయవలసిందిగా అక్కడి తమ ప్రతినిధికి తాము ఉత్తర్వు చేసివున్నటు కూడా వెల్లడి చేశారు టెహరాన్‌లోని తమ రాయబార కార్యాలయాన్ని మూసివేసి, జార్జి మిడిల్టన్ ఈ వేళ ఉద్యోగి కుటుంబసమేతంగా బాగ్దాద్‌కు కొరుమీద తరలిపోయాడు పరిహద్దులదాకా పెర్షియా ప్రభుత్వం వీరికి పోలీసులను తోడు పంపింది

సినిమా ప్రచారంలో వింత మార్గం

బొంబాయి అక్టోబరు 31 ఇప్పుడు బొంబాయిలో ప్రదర్శిస్తున్న ఒక కొత్త ఫిల్ముచిత్రమై ప్రచారం చేయడానికి ఒకనగర ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్ పరికొత్తమార్గాన్ని అవలంబించాడు నగరమునందలి వివిధభాగాల యందలి వేనకువేల పౌరులకు నేటి ఉదయం తంతివార్తలు వచ్చాయి తంతివార్తలో యేమున్నదో అని ఆదుర్దాగా వారు దాన్ని విప్పి చదివేటప్పటికి ప్రతివారు శ్లాఘిస్తున్న ఫీల్మును సకుటుంబంగా వచ్చిచూడండి అని దానిలో వున్నది అర్థం త్రికి పూర్వం ఈతంతి వార్తలను సెంట్రల్ టెలిగ్రాఫ్ ఆఫీసులో బుక్ చేశారు తెల్లవారేటప్పటికి అవి చేరాయి

గమనిక

ఆదివారం పత్రికలో (నవంబరు రెండవ తేదీగలది) గ్రంథవిమర్శ శీర్షికక్రింద తాడూరి లక్ష్మణాచారిగారి ఆంధ్రలిపి సంస్కారమనే వ్యాసములో సగము వారి పేరు లేకుండా పడినది ప్రక్క కాలములో ఒక గ్రంథవిమర్శ అసంపూర్ణముగా పడినది పాఠకులు ఈ పొరపాటునకు మన్నించాలని కోరుతున్నాము లక్ష్మణాచారిగారి వ్యాసములో ఇపుడు పడినదానిని ఆ వ్యాసమొదటిభాగంగా ఎంచుకోవాలనికోరుతున్నాము దాని రెండవభాగమును, గ్రంథవిమర్శను పూర్తిగాను వచ్చే ఆదివారం పత్రికలో ప్రకటిస్తాము

సంపాదకుడు.

స్వామి సీతారాం

భీమవరంప్రజల వీడ్కోలు

(స్వకీయ విలేఖరి)

భీమవరం, నవంబరు 1 "లోగడ ప్రకటించిన మాదిరిగా, సత్వర ఆంధ్ర రాష్ట్ర సాధనకై భారత రాజధాని ఢిల్లీలో రాజఘాట్‌వద్ద అమరణ ప్రాయోపవేశానికి కృత నిశ్చయుడనై రేపే యీ పట్టణం వదలి వెడుతున్నాను ఆంధ్రదేశంలో పెద్ద పట్నాలను చూచుకొని చెన్నపురి వల్లి అచ్చట నుండి ఎకాయెకిని ఢిల్లీపోవ సంకల్పించాను" అని నిన్న స్వామి సీతారాం తమకు పురవాసులిచ్చిన వీడ్కోలు సభ సందర్భములో చెల్లడించారు

రాష్ట్రనిర్మాణ విలంబనను నిరసిస్తూ జాలుచేయక పంటనే నిర్వివాద ప్రాంతాలతో రాష్ట్ర నిర్మాణం జరిగి తీరాలని, ఈ పాలకోజేటి సత్యనారాయణ శర్మ, గొట్టుముక్కల రామచంద్రరాజు, మాతే నారాయణరావు, నేతి వెంకటాచలపతి, గోకరాజు శ్రీరామరాజు శ్రీమతి కోటమర్తి కనకమ్మగార్లు మాట్లాడారు గోకరాజు శ్రీరామరాజుగారి వందనములతో సభ ముగిసింది 6 వ తేదీకి గ్రాండ్‌ట్రంకు ఎక్స్‌ప్రెస్‌లో మద్రాసు చేరుకుంటారు

బీమవరం పురపాలక సంఘం

పూర్వ సభ్యులకు వీడ్కోలు నూతన సభ్యుల ప్రమాణ స్వీకారం

భీమవరం, నవంబరు 1 ప్రస్తుత మ్యునిసిపల్ సంఘ సభ్యులకు పదవీకాలం నిన్నటితో పూర్తి అయింది యీ మధ్యనే ఎన్నుకోబడిన వారి ప్రమాణ వచనస్వీకారం జరిగింది ఈ సందర్భములో - పదవి ఛాలించబోతున్న పాత సభ్యులకు వీడ్కోలు నున్నూ, క్రొత్తవారికి స్వాగతమియ్యుతూ స్థానిక పురపాలక సంఘోద్యోగుడు తేనీటివిందు చేశారు పట్టణములో అధికార, అనధికార ప్రముఖులు పదుపురు హాజరైరి

స్వర్గీయ అడివి బాపిరాజుగారి పీఠిట స్థానిక మ్యునిసిపల్ అధ్యక్షులు శ్రీ గంధం వెంకయ్యగారిచే నూతనంగా ఒక ఎలిమెంటరీ స్కూలు తెరవబడింది

భీమవరంలో దుర్గాబాయి పార్కు ప్రారంభోత్సవం

స్థానిక పురపాలక సంఘ యాజమాన్యమున శ్రీరామపురం శ్రీ రాజరాజేశ్వరి చెర్వుగట్టువద్ద నూతనముగా నిర్మించబడిన దుర్గాబాయి పార్కు స్థానిక న్యాయవాది చైర్మన్ శ్రీ గంధం వెంకయ్య నాయుడుగారిచే తెరవబడింది

ఈ ప్రారంభోత్సవానికి పురప్రముఖులు, అధికారులు, పాత, కొత్త కౌన్సిలర్లు హాజరైనారు దుర్గాబాయిగారి సేవాపరాయణతను ఉగ్గడిస్తూ ఆమె పేరు - యీ పార్కుకు పెట్టడం మహద్గర్వకారణం - అన్నారు భీమవరంలో నూతనంగా నిర్మింపబడిన ప్రథమ పార్కు, యీ పార్కు విషయంలో శ్రీమతి పెండ్యాలఅన్నాయ, కౌన్సిలరుగారు ఎక్కువ కృషిచేశారు

(స్వ వి)

రాయలసీమకు ఆహార ధాన్యాల సరఫరాజోను

గుంటూరును కృష్ణాజిల్లానికూడా చేర్చాలని సూచన

మద్రాసు, నవంబరు 2 రాయలసీమ హోల్ సేల్ కో-ఆపరేటివ్ స్టోర్సుసంఘం నిన్నను హౌస్ లింగారెడ్డిగారి అధ్యక్షాన బి పి శేషారెడ్డి, ఎం మల్లిరెడ్డి, పి నారాయణరెడ్డిగారలు మద్రాసు ఆహారమంత్రి సి సుబ్రహ్మణ్యంగారినిచూచి రాయలసీమకు ఆహారధాన్యాల సరఫరాకి గుంటూరు జిల్లాకు తోడుమూడోమండలంలో కృష్ణాజిల్లానుగూడా చేర్చాలని విన్నవించారు కృష్ణాజిల్లానుగూడా చేరిస్తే రవాణా చిక్కులుగూడా తొలగగలవని చెప్పారు ప్రభుత్వం ఇప్పుడు మణుగుకు ఇస్తున్న 2½ అణాలలోటు అలవెన్సును ర్ అణాలకు పెంచాలని కోరారు మంత్రిగారు సావధానంగా ఆలోచిస్తామన్నారు

హిందూ మహాసభ వలంటీర్ల అరెస్టు

గ్వాలియర్, నవంబరు 1 సభలు ఊరేగింపులు ఒరుపకూడదనే నిషేధాజ్ఞను ఉల్లంఘించటం చేత 30 మంది హిందూమహాసభ వలంటీర్లను అరెస్టు చేశారు. గోధుమలగర తగ్గించవలసిన దని హిందూ మహాసభవారు సత్యాగ్రహం చేస్తున్నారు ఇంత మటుకు అక్టోబరు 4 నుండి 100 మంది అరెస్టు అయినారు.

జవహర్లాల్ నెహ్రూ సేవాగ్రాం యాత్ర

వార్ధా, నవంబరు 1 ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ నేడు సేవాగ్రాంలో బాబాజీ కుటీరం సందర్శించారు ఆర్యనాయకం అక్కడి కార్యకర్తలను నెహ్రూకు పరిచయం చేశారు

నెహ్రూ నేడు నాగపూర్ నుండి వార్ధా వస్తూండగా దారిలో అనేక చోట్ల ప్రజలు ఆయనను సందర్శించి, పూలమాలలు వేసి, స్వాగతసత్కారాలు చేశారు నెహ్రూ చిన్నపిల్లలను చేరబిలిచి దండలు వేశారు కెల్లార్ లో వార్ధా జనపదసభవారు ఎర్పాటుచేసిన పకం, వ్యవసాయ ప్రదర్శనాలను చూశారు రైతుల సమావేశంలో ప్రసంగిస్తూ తాము సేవాగ్రాం యాత్రకు బయలుదేరుతున్నారనీ, తమ మనస్సు మహాత్ముని మధురస్మృతులతోనూ, ఆయన బోధనలతోనూ నిండివున్నదనీ అన్నారు మహాత్ముని నాయకత్వాన మనం పోరాడి స్వరాజ్యం సంపాదించుకొన్నాము కాని యాత్ర ఇంకా ముగియ లేదు దేశ ఆర్థిక పునర్నిర్మాణం ఇంకా జరగవలసే వుంది దేశాభ్యుదయం ప్రజలకృషిమీదనే ఆధారపడి వుంది అందరూ ఉత్సాహంతో కష్టించి పని చేయాలి అని ఉద్బోధించారు ఏటవాలుగా వున్న గుట్టుమీద చేరివజనంఉద్దేశ్యస్వరంతో 'జైహింద్' నినాదంచేశారు నెహ్రూ వారికి 'రాష్ట్రగీతి' పాఠస్వరం వివరించి, దానిని ఆలపించినప్పుడు ప్రతివాడు తర్వాతి నెహ్రూ పిల్రీలో గోసేవా సంఘం ఎర్పాటుచేసిన గోప్రదర్శనం చూశారు సంఘ కార్యదర్శి రాధాకృష్ణబజాజ్ కార్యకర్తలను ఆయనకు ఎరుకపరిచారు ఆచార్య భన్సాలీ, మీరాబహిన్, సతీశచంద్రదాస్‌గుప్తా, జానకీదేవ్ బజాజ్ గార్లు అక్కడ వున్నారు నెహ్రూ అక్కడ భోజనంచేసే వార్దాపచ్చారు తర్వాతి ఇక్కడినుంచి బయలుదేరి కాంగ్రెస్ కార్యవర్గ ప్రధాన సమావేశానికోసం జరిగిన బజాజ్‌వాడీనిల్లి ఒక గంటసేపు అక్కడ గడిపారు తర్వాత మహిళాశ్రమం చూసి సేవాగ్రాం చేరారు అక్కడ గ్రామీణ విశ్వవిద్యాలయానికి ప్రారంభోత్సవం జరపడానికిముందు ప్రాథమిక విద్యాశిక్షణపొందిన 20 మంది విద్యార్థులకు యోగ్యతాపత్రాలుపంచిపెట్టారు రాత్రి హిందూస్థానీ తిలీమా సంఘం వారర్పాటుచేసిన భారత్-కీ కథ అనే నాటకం చూశారు

'అర్జునపేయం'

నెహ్రూకు కుమరప్ప ఒసగిన వానీయం

వార్ధా, నవంబరు 1 ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ నేడు నాగపూర్ నుంచి ఇక్కడికి వస్తూండగా సెల్లార్లో జె సి కుమరప్ప ఆయనకు స్వాగతమిచ్చి, పూలమాలవేశారు కుమరప్ప ఈ గ్రామంలో 6 నెలలుగా తమ ఆశ్రమం ఎర్పాటు చేసుకొని వుంటున్నారు ఆశ్రమంలో నెహ్రూకు 'అర్జునపేయం' అనే పానీయం ఇచ్చారట దానిని రుచిచూసి చాలా బాగున్నదని నెహ్రూ అన్నారు దీనిని అర్జునవృక్షం బెరడుతో తయారుచేస్తారనీ, టీ, కాఫీలకంటే ఇది పురాతన పైనదనీ, 70 ఏండ్ల క్రితం దక్షిణదేశంలో కొన్నిచోట్ల దీనిని వాడుతూ వుండేవారనీ కుమరప్ప నెహ్రూకు తెలియచేశారు పంచదార మాని తాటి బెల్లం వాడవలసిందిగా తాము గ్రామస్థులకు బోధించినట్లు కూడా కుమరప్ప నెహ్రూకు చెప్పారు.

ముసలమ్మ పట్ల ప్రధాని ఆదరణ

వార్ధా, నవంబరు 1 ఈ సమీపంలోనే ఉన్న సిఫ్రీగ్రామానికి చెందిన ఒక ముసలమ్మ ఒకగిన్నెడు పాలూ, ఒకగిన్నెడూ పెరుగూ ఎంతో ఆప్యాయంతో తెచ్చి, ప్రధాని నెహ్రూకు భక్తిప్రపత్తులతో సమర్పించుకొని, కొదనకుండా రెండూ తాగమని కోరింది

ఈ ఆతిథ్యమిచ్చి ఆయనను ఆదరించడానికై ఆ వృద్ధురాలు ఆయన రాకకు ఎదురు తెన్నులు కాస్తూ, గుంపుతోపాటుగా మిడిమిడి యెండలో మన్నక కూర్చొనియుండి, ఆయన రాగానే తన కొన్కలు సమర్పించి, రుచి చూడమని బతిమాలింది వేదిక మీదికి వెళ్లుతూ వెళ్లుతూ వున్న పండితనెహ్రూ ఆ ముసలమ్మ కోరికను కాదనలేక ఆమె యిచ్చిన గిన్నెడు పాలూ అంది పుచ్చుకొని తాగి ఆమెను సంతోషపెట్టారు రెండోగిన్నెలోని పెరుగును కూడా తాగమని ఆమె పటుపట్టింది గాని రెండూ పుచ్చుకోలేనని నెహ్రూ వప్పుతూ చెప్పి ఎళ్ళిపోయాడు ప్రధాని నెహ్రూ తన నిరాడంబరతనుకు ఆ వృద్ధురాలు ఎంతో మురుస్తూ తనచారిని తాను గుంపులోకి వెళ్లిపోయింది

నృత్య నాటకంలో నెహ్రూ వేషం

నాగపూర్ నవంబరు 2 ప్రధాని నెహ్రూ సేవాగ్రాంలో హిందూస్థానీ తాలిం సంఘం విద్యార్థులు ప్రదర్శించిన దృశ్యప్రదర్శనంలో ఒక పాత్రిగా పాల్గొన్నారు

నిన్నరాత్రి ఇచ్చట ఈ విద్యార్థులు భారత్ కీ కథ అనే నృత్యనాటకాన్ని ప్రదర్శించారు.

ఉపవాసాలవల్ల రాష్ట్రం రాదు

ఆంధ్రలో పరిస్థితులు చక్కపడుతున్నవని ప్రకాశంగారి ఆనందం

మద్రాసు, నవంబరు 2 "అధ్వాన్నంలో పడ్డ ఆంధ్రదేశ పరిస్థితులు దైవవశాత్తు మళ్లీపాలునపడి ఒకదారికి వస్తున్నట్లున్నాయి రాష్ట్రం వెంటనే వస్తుందనే ఆత్రంలో అరవలకు సహజంగా సంక్రమించవలసిందానికన్న అధికంగా పదులుకోవలసివచ్చినదని ఆంధ్రప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డిగారు ధైర్యంతో చేసినప్రకటన కొనియాడదగింది ఈ వ్యవహారం అదినుంచీ పరిశీలిస్తామని ఆయన అన్నారు వారేర్పాటుచేసిన సమావేశం ఆరోతేదీన జరుగనున్నది ఉపవాసాలవల్ల, యాదినవల్ల రాష్ట్రం తెచ్చుకుందామనేరకం మనిషిని నేను గాదు"

అని నిన్న సాయంకాలం త్యాగరాజ నగరంలోని మద్రాసు సాంఘిక సాంస్కృతిక సంఘంలో మాట్లాడుతూ శ్రీ టంగుటూరి ప్రకాశంగారు అన్నారు శ్రీ దోర్బల శోభనాద్రి శాస్త్రిగారు అధ్యక్షతి వహించారు

"అయితే గాంధీగారు చెప్పినట్లు శాంతియుతమార్గాన దాన్ని సాధించాలని అనుకుంటున్నాము ప్రజాభిమతాన్ని గుర్తెరుగలేకున్న ప్రభుత్వంతో తుదివరకు పోరాడి ప్రజలు రాష్ట్రాన్ని స్థాపించుకోవలెనే నా అభిప్రాయం అధికారంలో ఉన్నవారు పరిస్థితులు అటి వారి వశంతప్పకుండా వివేకంతో వర్తించాలి" అని అన్నారు

ప్రకాశం పంతులుగారు తొలుత దేశంలో ప్రస్తుత ప్రభుత్వం బ్రిటిషువారు పెట్టిన వరవడిలోనే ఎల్లా బోతోందో, ఆహార పరిస్థితిని ఎల్లా పరిష్కరించ లేకున్నారో వివరించారు కాశ్మీర్ సమస్య కొరకరాని కొయ్య అయినా పండిత నెహ్రూ చాకచక్యంవల్ల పరిస్థితి మన చేతులు దాటకుండా ఎల్లా నిగ్రహించుకుంటూ వస్తున్నదీ ప్రశంసించారు తాము తమ కళ్ళతో కాశ్మీర్‌లో చూసిన పరిస్థితులను పంతులుగారు చెబుతూ విద్యార్థులు కాశ్మీర్, హిందూలయాలు, అచ్చటి నదులు, మన సరిహద్దు సమస్యలను క్షుణ్ణంగా ఆకళింపు చేసుకోవలెనన్నారు ఒకవంక కాశ్మీర్, మరోవంక చైనా, ఇంకోవంక రష్యావల్ల వస్తున్న చిక్కులను భారతీయులు ఎదుర్కోవాలన్నారు కాశ్మీరును భారతదేశ అంతర్భాగంగా చేసుకోవాలని, కాశ్మీరు చెయ్యిజారిపోతే భారతదేశానికి భద్రతేలేదని గ్రహించాలని పంతులుగారు హెచ్చరించారు

ఆంధ్రరాష్ట్రవివాదను గూర్చి ప్రకాశంగారు ప్రస్తావిస్తూ ఇల్లా చెప్పారు -"థార్ కమిషను నేను సమర్పించిన నివేదికలో మనపరిస్థితులన్నీ అంకెలూ సమగ్రంగా వివరించి చెప్పాను అందులో నేనేమీ ఎక్కువయించి లేదు ఆనివేదికను మీరంతా పరిశీలించి తెలుసుకోండి రాష్ట్రం ఉపవాసాలవల్ల వస్తుందని నాకు నమ్మకం లేదు గాంధీగారు తనుతప్ప మరొకరు ప్రాయోపవేశం చేసే అధికారం లేదని చెప్పిఉన్నారు ఇప్పుడు పొట్టిశ్రీరాములుగారు అనే గాంధీసిద్ధాంతాల్లో నమ్మకం ఉన్నవారనిపిస్తే, శాంతియుతంగా రాష్ట్రం సాధించాలనుకుంటున్న ఆయన ప్రాయోపవేశం చేస్తున్నారు ఆ మధ్యన కూడా ఇంటిముందు గూడా ఇద్దరు కుర్రాళ్లు ప్రాయోపవేశం మొదలు పెట్టిన కథ మీకు తెలుసునుకుంటాను మొదలు పెట్టడం, ముగించడం గూడా సాంతం పోయింది నాకు ఇష్టం లేని పనిని మీరు చచ్చి అయినా నాచేత చెయించలేరు అని వాళ్లకు నేను నచ్చచెప్పాను రాష్ట్రం కోసం ఇల్లా మన శక్తి దార్ఢ్యాలను వృథాచెయ్యడం నాకు గిట్టదు ఈ శ్రీరాములుగారికి గాంధినిధి నిర్వహణ భారం ఒప్పజెప్పడానికి నేనే కొరకుణ్ణి ఈయన ఇదివరకు ఉపవాసం చేసి నప్పుడు మానిపించాను కూడా శాంతియుతి మార్గాన రాష్ట్రం సాధించాలనే ఆయన ఆవేదన ఆ పరిస్థితి అంతా మీరు గ్రహించాలి'

'పొట్టి శ్రీరాములుగారు ప్రాయోపవేశం చేస్తున్నారు ఆంధ్ర నాయకులు ఊరికే కూర్చుంటే ఎల్లాగ అని అన్నారు ఆంధ్ర నాయకులు ఏమిటి చెయ్యడం మనం చాలా కష్ట కాలంలో ఉన్నాము అధ్వాన్నంపడ్డ మన దేశ పరిస్థితులు మళ్లీ ఒకపాటునపడి దారికి వస్తున్నట్లున్నాయి ఆంధ్ర ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవ రెడ్డిగారు విభజన సంఘ కార్యకలాపంలో రాష్ట్రం వెంటనే వస్తుందనే ఆత్రంతో అరవలకు సహజంగా సంక్రమించవలసిన దానికన్న అధికంగా వదులుకోవలసి వచ్చిందని ప్రకటించారు వారు ధైర్యంతో చేసిన ఈ ప్రకటన కొనియాడదగింది ఈ వ్యవహారం మళ్లీ మొదటినుంచీ పరిశీలిస్తామని ఆయన అన్నారు ఆయన ఆరోతేదీ సమావేశం ఎర్పాటు చేశారు వ్యవహారం సక్రమ మార్గాన పడవగలదని, అందుకు సూచనలు కనిపిస్తున్నాయనీ అనుకుంటున్నాను"

"ఆంధ్ర నాయకులు ఏకో చెయ్యలంటే ఏమిటి చెయ్యడం? అధికారంలో ఉన్న వారికి దిద్దిపుటాలి ఏఉపవాసాలు గాని ఏ పనిగాని చేసి ఏమి ప్రయోజనం? గాంధీగారు వచ్చిపోయే ముందు ప్రకాశం మా ఆంధ్ర రాష్ట్రం వచ్చేస్తోంది వ్యవహారం అంతా శాంతియుతంగా క్రమంగా దిగ్గుకోండి" అని ఆయన అన్నాడు కాంగ్రెసు కళ్లల్ల ఘాయిష్ అయిందని దాన్ని రద్దుచెసి లోకసేవాసంఘంగా సర్వోదయసిద్ధాంతాలవనుసరించి వ్యవహరించ మన్నాడు ఆ ప్రకారం చేసిఉంటే మకకేనాకు ఇన్ని చిక్కులు వచ్చేవి గావు అగాంధీగారి సలహా ప్రకారమే శాంతియుతి మార్గాన రాష్ట్రం స్థాపించుకోవాలని నేను అభిప్రాయ పడుతున్నాను నాకు మల్లేనే చాలామంది ప్రజలు నమ్ముతున్నారు అయితే ఢిల్లీరి ముష్టి అడిగి యాచించి రష్టం తెచ్చుకోవాలనే పద్ధతులు నాకు గిట్టవు ఉపవాసాలు చేసి రాష్ట్రం తెచ్చుకోవడం నాకు ఇష్టంలేదు రాష్ట్రాన్ని ప్రజలు తమ స్వంతబలంవల్ల స్థాపించుకోవాలి ప్రజాభీమతాన్ని గ్రహించకుండా లేని ముఖ్యత్వి ప్రభుత్వాన్ని కూలించ వరకు పోరాడటానికి నేను సిద్ధంగానే ఉన్నాను అయితే ఈఉద్యమం శాంతియుతంగా ఉన్నంతవరకు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా కూర్చోవడమేనా అని అనుకుంటున్నాను అహింసావాదుల చేతులనుంచి పరిస్థితులు వశం తప్పి రక్తపాత విప్లవం వస్తేనే గాని అధికారులకు చలనం కలుగదా అని అనుకుంటున్నాను ప్రభుత్వంతో వివేకం వర్తించాలి"

సంఘాధ్యక్షులు దోర్బల శోభనాద్రి శాస్త్రిగారి వందనాలతో సభ ముగిసింది

మద్రాసు, నవంబరు 2 పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఎం ఎల్ ఎ గారు ఒక ప్రకటచేస్తూ మద్రాసు సమస్య పరిష్కారం ప్రజాభిప్రాయంద్వారా జరగాలని ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షులు సంజీవ రెడ్డి, కమ్యూనిస్టు నాయకులు నాగిరెడ్డిగారలు చెప్పడం బాగాఉన్నదనీ, ఈ ప్రతిపాదన అంగీకారానికి అఖిలపక్ష సభకు సంజీవ రెడ్డిగారు ఏర్పాటు చెయ్యాలనీ కోరుతున్నారు

సంపు సేవాసమితి వార్షికోత్సవాలు

మద్రాసు, నవంబరు 2 సెంట్ క్రిస్టోఫర్స్ ట్రెయినింగ్ కాలేజి ప్రిన్సిపాల్ మిస్. కె ఎస్ బ్రాత్వే విద్యార్థులు సంఘ సేవలో చూపుతున్న శ్రద్ధను ప్రశంసిస్తూ గవర్నమెంటు ఆర్ట్స్ కళాశాలలో జరిగిన మద్రాసు విద్యార్థుల సంఘ సేవా సమితి వార్షికోత్సవాలను ప్రారంభిస్తూ మాట్లాడారు నగరంలోని 16 కళాశాలల విద్యార్థుల ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు

మిస్ బ్రాత్వే అమెరికాలో ఈ సందర్భంలో జరుగుతూన్న కృషిని వివరిస్తూ కళాశాలల విద్యార్థులు పరస్పర సహకారంతో సేవ చెయ్యాలన్నారు కార్పొరేషను కమిషనరు చల్లా వరసింహంగారు విద్యార్థులకు కార్పొరేషను సహాయం చేస్తుందన్నారు కొన్ని ఉపన్యాసాలు జరిగాక సభ

జనవాక్యం ద్వారా మద్రాసు భవిష్యత్తు నిర్ణయం

కాశీశ్వరరావుగారి సూచన

విజయవాడ, అక్టోబర్ 31 మద్రాసు నగరం భవిష్యత్తును జనవాక్యం ద్వారా (రెఫరెండం) నిర్ణయించుకోవలెప్పదని, యీ జనవాక్యము తీసుకొనుటకు వెంటనే ప్రయత్నింపబడవలెనని, అయ్యదేవర కాశీశ్వరరావుగారు నేనుకు చేసిన పత్రికా ప్రకటనలో సూచించారు "రెండు ప్రశ్నలపై, యీ జనవాక్యం స్వీకరించాలి అనుమద్రాసు ప్రత్యేక రాష్ట్రముగా ఉండవలెనా? లేక తమిళరాజధాని కావలెనా రెండు బ్యాలెట్ పెటెలు పెట్టి, మద్రాసుప్రజల అభిప్రాయం తెలుసుకోవాలి తక్కిన తెలుగుజిల్లాలన్నింటిని వెంటనే ఆంధ్రరాష్ట్రముగా విడదియమని కోరాలి మనం రాజధానిని కట్టుకొనుటకు కొన్నికోట్ల రూ॥ లు పరిహారం కోరాలి నూతన రాజధాని కట్టుకొని అక్కడికి పోవు వరకూ మద్రాసునగరంలోనే ఆంధ్ర రాజధాని ఉండవలెను, మద్రాసు భవిష్యత్తును ముందుగానే తేల్చుకుంటాము గనుక యిక వారితో తగాదా ఉండవక్కరలేదు ఆంధ్రరాష్ట్ర శాసన సభీయ కమీషను యేర్పాటు చేసి, అన్ని జిల్లాలకు వీలుగా ఉండేట్లు రాజధాని స్థలమును నిర్ణయించాలి అక్కడి రాజధానిని కట్టుకోవాలి ఇది వెంటనే జరుగవలసిన ప్రయత్నము మనము గట్టిగా ఆందోళనచేసి విశాలాంధ్రను గూడ సాధించుకొంటే, వేరే రాజధాని కట్టుకోవక్కరలేకుండా హైదరాబాదు నగరమే విశాలాంధ్ర రాజధాని కాగలదు" అని కాశీశ్వరరావుగారు తమ ప్రకటనలో తెలిపారు

ఆంధ్రరాష్ట్రము స్వయంపోషకము కాకూలదని మొన్న లా కాలేజి సభలో రామకృష్ణగారు వెల్లడించిన అభిప్రాయంపై వ్యాఖ్యానిస్తు, యీ సందేహం చాలా సంవత్సరముల క్రిందటే అందరూ వదలిపెట్టియుండగా, మరల రామకృష్ణగారు దానిని పునశ్చరణ చేయడం కోచనీయమని అన్నారు ఇటీవలమ్యునిసిపల్ ఎన్నికలలో కమ్యూనిస్టుల ప్రాబల్యం నిలచేది కాదని తేలిపోయిందని, ఆంధ్రరాష్ట్రంలో కమ్యూనిస్టుల ఆధిపత్యం వస్తుందన్న భయం అవసరంలేదని రావుగారు అన్నారు

మద్రాసునగరంపై రాజగోపాలాచారిగారు యిటీవల చేసిన ప్రసంగాల విషయం ప్రస్తావిస్తు, ఆచార్యులవారు మౌనంవహించి యుండినచో భావ్యంగా ఉండదని మద్రాసులో ఆంధ్రులు నూటికి 16 మంది మాత్రమేనని వారు అనడం సమంజసంగాలేదని, జనాభా లెక్కలు బయటపడ్డతరువాతే, ఎవరి సంఖ్య ఎంతో అందరమూ చదువుకోవచ్చునని కాశీశ్వరరావుగారు విమర్శించారు

ప. గోదావరి కాంగ్రెస్ వ్యవహారాలు

అధ్యక్షునిపై అవిశ్వాస తీర్మానానికి ప్రయత్నం

తణుకు, అక్టోబరు 31 పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఆర్. బి పినీడుగారిపై రాజమండ్రి జిల్లా కాంగ్రెస్ సమావేశంలో "విశ్వాస రాహిత్య తీర్మానం" ప్రవేశపెట్టే సమిత్తం కొన్నారు తాలూకాసుండి కాంగ్రెసులో ఒకవర్గం ప్రచారం చేస్తున్నారు వారు ఇప్పటికి 62 సంతకములు అగ్యక్షునకు వ్యతిరేకముగా సేకరించినట్లు రూఢిగా తెలుస్తున్నది

ఆంధ్రరాష్ట్ర ముస్లిం ధర్మాదాయాల సభ

పార్లమెంటులోని బిల్లును సమర్థిస్తూ తీర్మానం

విజయవాడ అక్టోబరు 30 ఆంధ్రరాష్ట్రముస్లిం వకఫ్ (ధర్మాదాయాల) సభ మొన్న యిక్కడ జరిగింది వివిధ ప్రాంతాలనుండి 140 మంది ప్రతినిధులు వచ్చారు పార్లమెంటులో ప్రతిపాదించబడిన ముస్లిం ధర్మదాయాలరక్షణ బిల్లును ప్రతిపాదిస్తూ, ధర్మదాయాల రక్షణకమిటీల నిర్మాణంలో కొన్ని సవరణలు సూచిస్తూ తీర్మానించారు అవగరనైన సవరణలు తీయారుచేసి ఆయా ప్రభుత్వాలకు పంపేందుకు ఒక ఉపసంఘం నియమించారు

లాగుడు బండికింద పడి స్త్రీ మరణం

గుంటూరులో దుస్సంఘటన

గుంటూరు, అక్టోబరు 31 ఈరోజు సాయంత్రం సుమారు నాల్గుగంటలకు స్థానిక పురపాలకసంఘ భవనమునకు ముందు రోడ్డుమీద గుంటూరు 30 ఏండ్ల స్త్రీ ఒక లాగుడుబండి క్రింద పడి ప్రాణములు కోల్పోయినది ఆమె ఒక తట్ట నెత్తిన పెట్టుకొని రోడ్డుమీద పోవుచుండగా ఒకవైపున ఒక రిక్షా బండి, మరొకవైపున ఒక లాగుడుబండి వస్తూవున్నట్లున్నూ, రిక్షా మార్గము నుండి తప్పించుకొనుటకు ప్రయత్నించుటలో లాగుడు బండి కోట కొని ఆమె దానిక్రింద పడినదనీ, మీదగా బండపోయి ప్రాణములు పోయినట్లున్నూ తెలుస్తున్నది. (స్వ. వి.)

కావలి ఆస్పత్రి నూతన భవనములు

మెడికల్ సర్వీసెస్ డైరెక్టరు ప్రారంభోత్సవం

కావలి, అక్టోబరు 31 శ్రీ కేసరి సుబ్రహ్మణ్యం శ్రీమతి దేవరపల్లి అన్నపూర్ణమ్మ శ్రీమతి అడిపాల పిచ్చమ్మగారలచే స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో నిర్మింపబడిన నూతన భవనములకు క్రితం ఆదివారం శ్రీ డాక్టరు పి అరుణాచలంగారు (డైరెక్టరు ఆఫ్ మెడికల్ సర్వీసెస్) ప్రారంభోత్సవం జరిపారు ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రొఫాన్సెలరు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షత వహించారు గోపాలరెడ్డిగారు కొంపలకు వసతి గృహ నిర్మాణము గావించిన దాతలను అభినందించి యిటువంటి ధర్మకార్య నిర్వహణకు కలవారు యింకా యింకా ముందుకు రావాలి అన్నారు శ్రీ అరుణాచలం మాట్లాడుతూ పేదల కష్టాలను తీర్చే ప్రయత్నంలో ప్రతివారు ప్రభుత్వానికి తోడ్పడ వలసిందిగా కోరారు శ్రీ డాక్టరు యం కృష్ణమూర్తిగారి అభినందనంతోను, తేనేటి విందుతో సభ జయప్రదంగా ముగిసింది

బందరు పురపాలక సంఘ వ్యవహారాలు

ప్రతిపక్షంఆక్షేపణలకు తావివ్వకుండా తీర్మానాల ఆమోదం

బందరు, అక్టోబరు 31 స్థానిక పురపాలక సంఘ సమావేశం, క్రితం శనివారం సాయంత్రం, చైర్మన్ పి టి ఏస్ చలపతిరావుగారి అధ్యక్షతన జరిగింది ఆగస్టుమాసంనుండి పరిష్కారం గాకుండా అనేక అంశములతో మిగిలి ఉన్న 3 ఎజెండాలను ఎట్లాగైనా పూర్తిచేస్తామని ఆమోదించాలని, పురపాలక సంఘంలోని కాంగ్రెసు పార్టీవారు అభిప్రాయం వెల్లడించుటచే, ఎజెండా అంశములపై చర్చలకు గాని ప్రతిపక్షంగారి ఆక్షేపణలకు గాని అవకాశం కల్పించకుండా వ్యవహారం నడుపబడింది ముఖ్య విషయాలపై గూడా ప్రతిపక్షంవారి తీర్మానాలు రికార్డుచేయడం ఓటుకు పెట్టడం లేక తిరస్కరింపబడినవి అందువల్ల సభలో కొంత గిలభా జరిగినది

ప్రథమమున తుర్లపాటి వెంకటేశ్వర్రావుగారు, "మున్సిపల్ స్కూళ్ళ సెకండరీగ్రేడు ఉపాధ్యాయులు ఆర్ సూర్యనారాయణగారు పెట్టిన రిట్ దరఖాస్తుపై హైకోర్టువారు యిచ్చిన తీర్పు వకలు వచ్చిన తరువాతగూడా కమీషనర్ గారు జె నాగేశ్వర్రావుగారిని సూపర్సెజరుగా పని చేయించుచున్నందుకున్నూ, హైకోర్టువారు సూర్యనారాయణగారికి యిప్పించిన ఖర్చులనుయివ్వవలసుకున్నూ, కమీషనర్ చర్యపై తీవ్ర అసంతృప్తి తెలుపుటకు సభను 5 నిముషములపాటు వాయిదా చేయాలని కోరుతూ విరామతీర్మానం ప్రతిపాదించారు హైకోర్టు ఉత్తర్వును ప్రభుత్వానికి పంప, ప్రభుత్వ ఉత్తర్వులకు ఎదురు చూస్తున్నామని చెప్పి, తీర్మానాన్ని చైర్మన్ త్రోసిపేశారు

లోగడ యీ మున్సిపాలిటికి కమీషనర్ గా పనిచేసి, ప్రస్తుతం రాజమండ్రికి కమీషనర్ గా ఉన్న ఆర్ లక్ష్మీపతిగారు, బెజవాడకు వచ్చి డిప్యూటి ఐ ఎల్ బి గారి ఆఫీసులో యీ మున్సిపాలిటీకి సంబంధించిన రికార్డులుచూచి వెళ్లినందుకు 35 రూలు మంజూరుచేసే బిల్లు మంజూరుకు రాగా, వెంకటేశ్వర రావుగారు యీ బిల్లు మంజూరు చేయడానికి వీల్లేదని ఆక్షేపణ లిచ్చారు లక్ష్మీపతిగారు స్వంతి పనిమీద బెజవాడ వచ్చారుగాని యీ పనిమీదగాదని అధిక్షేపణలో తెలిపారు ఖర్చు మంజూరుచేయాలని పార్టీ కౌన్సిలర్ సి హెచ్ విరాఘవరావుగారి ప్రతిపాదనకు అధిక్యతయిచ్చి, వెంకటేశ్వరరావుగారి తీర్మానాన్ని తరువాత వ్రాస్తానని చైర్మన్ చెప్పారు రాఘవరావుగారి తీర్మానం కౌన్సిలు ఆమోదించగా, యిది ఆర్థిక వ్యవహారమునకు సంబంధించినవిషయం గనుక, ఓటు తీసుకోవాలని కోరగా చైర్మన్ గారు నిరాకరించారు అంతటితో సభలో కొంత గిలభా జరిగినది

ఆడిట్ ఆక్షేపణలకు సమాధానం

1950 51 సంవత్సరమున అడిట్ చేయబడిన జమాఖర్చు లెక్కలపై వచ్చిన ఆక్షేపణలకు, పురపాలక సంఘం తరఫున తయారైన సమాధానాలను ఆమోదించవలసిందిగా కాంగ్రెసుపార్టీవారు ప్రతిపాదించారు కొన్నింటికి సమాధానాలు సరియైనవి కానందున, ప్రతి ఆక్షేపణ దానికిచ్చిన సమాధానము డాలా వెంకటేశ్వర్రావుగారు కోరగా ఆ విధంగానే చేయబడింది

గోదావరి స్టేషన్ వద్ద వంతెన

పురవాలక సంఘంవారి మంజూరు

రాజమండ్రి, అక్టోబరు 31 అధికారం నుంచి వైదొలగిపోతున్న ప్రస్తుత పురపాలక సంఘంవారు కడపటి సారిగా సమావేశమై, గోదావరి రైల్వే స్టేషన్ వద్దనున్న రివర్ బ్రిడ్జి కట్టుటకు గాను 19080 రూ.లు మంజూరు చేశారు (పి. టి. ఐ.)

నందికొండ ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సమావేశానికి అల్లూరి సత్యనారాయణరాజుగారి తీర్మానం

ఏలూరు, అక్టోబరు 30 మద్రాసు ప్రభుత్వం నందికొండ ప్రాజెక్టుల నిర్మాణానికి పూనుకోవాలనికోరే ఒక తీర్మానాన్ని అల్లూరి సత్యనారాయణరాజుగారు నవంబరు 6-వ జరిగే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సమావేశంలో ప్రతిపాదించనున్నారు ఈవిషయమై వారు అధ్యక్షుడు సంజీవరెడ్డిగారికి తెలియచేశారు తీర్మానం ఈ విధంగా వుంది మద్రాసురాష్ట్రంలోని ఆహారకొరతను పూర్తిగా అవకాశమున్న నందికొండ ప్రాజెక్టు నిర్మాణాన్నే ఖోస్లాకమిటీ సిఫార్సు చేసినదని వినడానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుసంఘం తన సంతోషాన్ని తెలియజేస్తోంది ఈ సిఫార్సునూ, ఆంధ్ర ప్రజాభిప్రాయాన్నీ గుర్తించి మద్రాసుప్రభుత్వం వెంటనే ఈ ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకోవాలిసిందిగా, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘం కోరుతుంది

సత్యనారాయణరాజుగారు ఈ విషయమై ఒక ప్రకటనచేస్తూ ఆంధ్రులలో ఏ విషయంలోనూరానివిధ్వేషం నందికొండప్రాజెక్టు విషయంలో వచ్చిందనీ, అన్నివర్గాల ప్రజలూ, రాజకీయపార్టీలూ ఈ ప్రాజెక్టును డిమాండ్ చేస్తున్నదనీ ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తుందని ఆశిస్తామనీ అన్నారు యీ ప్రాజెక్టుకు కావలసిన పరిశీలన జరుగలేదు అని చెప్పేసాకులో ఎట్టి అర్థమూ కనిపించదు యిదివరకే పరిశీలన జరిగియున్నదని అనేకమంది నిపుణులు చెప్పారు అయినా అది చాలదని తలిస్తే తిరిగి పరిశీలన జరిపించడానికి ఏప్రజాప్రభుత్వం సంకోచించదు అసలు ప్రజాభిప్రాయాన్ని మన్నించాలనుకుంటే, పరిశీలన చేయించడం ఏమాత్రం కష్టంకాదు కనుక ఆంధ్రులంతా ఐక్యకంఠంతో సక్రమాందోళనచేసి మద్రాసు ప్రభుత్వాన్ని నందికొండప్రాజెక్టు నిర్మాణానికి పూనుకొనేట్లు చేయాలి ఆంధ్ర మంత్రులూ, ఆంధ్ర శాసనసభాసభ్యులూ దీన్ని ప్రధాన ప్రజాసమస్యగా తీసుకోవాలి రాజావు ఆంధ్రదేశ్ కాంగ్రెసుకూడా యీ సమస్యనైన ఒక ఖచ్చితమైన దారిచూపిస్తే బాగుంటుందని భావిస్తున్నాను

నందికొండ గురించి మద్రాసు హైద్రాబాదుల పూర్వ ఒప్పందం

మదరాసు, నవంబరు 1 కృష్ణానది మీద ఎమి ప్రాజెక్టులు కట్టినా అది హైదరాబాదు, మదరాసు రాష్ట్రాలలోని ప్రాంతాలకు ఉపయోగపడేటట్లు కట్టాలని మదరాసు ప్రభుత్వము, హైదరాబాద్ ప్రభుత్వము ఈ రెండూ 1930 సంవత్సరములో ఒక ఒప్పందం చేసుకున్నాయి ఆ సందర్భంలో ఈ రెండు రాష్ట్రాలకు లాభం కలిగేటట్లుగా సమిష్టి రిజర్వాయరు నిర్మాణము గురించి పరిశీలించుటకు కూడా వప్పందం కుదిరింది

ఈ రోజున ప్లానింగ్ కమిషన్ వారు కృష్ణా గోదావరి ప్రాజెక్టుల విషయంలో మదరాసు హైదరాబాద్ ప్రభుత్వాల సహకారంతో పునః పరిశీలన జరుగవలసివున్నదని ప్రకటించడమును చూచి విజ్ఞులు ఈ పై విషయాన్ని, పై వప్పందాన్ని పేర్కొంటున్నారు

అప్పర్ కృష్ణా ప్రాజెక్టు పరిశీలన పూర్తి అవుతూవున్న కొలదీ లోయర్ కృష్ణా ప్రాజెక్టు నిర్మాణమునకుకూడ తగిన స్థానాన్ని నిర్ణయించుటం విషయమై 1930 లోనే మదరాసు హైదరాబాద్ ప్రభుత్వాలు ఆలోచనలు ప్రారంభించాయి, కృష్ణానదిమీద ఎట్టి ప్రాజెక్టును నిర్మించినా అది తక్కువ వ్యయంతో నిర్మింపబడాలంటే కృష్ణా తీర వాసులకు లాభం కలగాలి అంటే హైదరాబాద్ మదరాసు ప్రభుత్వాలు కలిసి ఈ పనికి పూనుకోవలసి వుంటుంది అటువంటి సమష్టి స్కీముకోసు పరిశీలను సమిష్టిగ జరపాలని 1930 లోనే ఈ రెండు ప్రభుత్వాలు అంగీకరించాయి కృష్ణలో దిండ్లకలిసే ప్రదేశానికి దిగువను ఇట్టి ప్రదేశాన్ని నిర్ణయించుటం రెండు రాష్ట్రాలకు లాభకరమనికూడ అప్పుడు భావించబడింది కృష్ణాదిండేరుల సంగమానికి పైన అయితే కృష్ణ రెండువైపులా ఎత్తయిన కొండలచేత అగుమబడి ప్రవేశించు కాల్వలు త్రవ్వటానికి ప్రతిబంధకమైవుంటుంది మరుగు కృష్ణా దిండేరుల సంగమానికి దిగువన చింతలలాలెం వరకు పోతే హైదరాబాద్‌కు లాభించేది ఎక్కువ అందువలన ఈ రెండు ప్రభుత్వాలు కృష్ణా దిండేరుల సంగమానికి చింతలపాలెమునకు నడుమ ఒక ఉచిత ప్రదేశాన్ని ప్రాజెక్టు నిర్మాణం నిమిత్తం పరిశీలన చేసి నల్గొండ జిల్లాలో వున్న నందికొండ అనుకు అనువైనదిగ నిశ్చయంకూడ చేశారని ఈ విజ్ఞులు అంటున్నారు

కాని కారణము ఏమో తెలియదు కాని మదరాసు ప్రభుత్వం రానురాను ఈప్రాజెక్టు పట్ల అనాదర భావంవహించుటం ప్రారంభించింది ఇందుకు కృష్ణా పెన్నారు ప్రాజెక్టులలోని ఎర్పాటు మాకారణమై వుంటుందని ఈవిజ్ఞులు అంటూన్నారు. అదీగాక మదరాసు ప్రభుత్వం [illegible] పరిశీలన చేసిన వప్పందాన్ని [illegible] పరిశీలన చేసి ద్రాక్షారామ పరిశీలన [illegible] మీద తీర్మానం [illegible] హైదరాబాదు రాష్ట్రానికి ఈ ప్రాజెక్టు పరిశీలనకు ఎట్లయినా దిగవలసి అవసరం కలిగింది హైదరాబాదు ప్రభుత్వం చేసిన పరిశీలనవల్ల కూడ మదరాసు రాష్ట్రంలో తెలుగు ప్రాంతానికి చెందిన నందిగామ తాలూకాలో 2,99,000 ఎకరాలకు నీరు లభిస్తుందని అయితే ఈ నీరు మదరాసు రాష్ట్రంలోని తెలుగుగడ్డమీద పారటానికి మదరాసు ప్రభుత్వం అంగీకారం తెలపవలసి వుంటుంది ఎందుచేతనంటే ఈ కృష్ణ నీరు మదరాసు రాష్ట్రపు వాటాకని కేటాయించిన కృష్ణ నీరుకి జమాఖర్చులవలసి వుంది ఇందుకు ప్రస్తుతపు మద్రాసు ప్రభుత్వం ఎంతవరకు అంగీకరిస్తుందో చెప్పటం కష్టమని ఈ అభిజ్ఞులు అంటున్నారు

అసలు నందికొండప్రాజెక్టులోవున్న మహాసౌలభ్యాన్ని గురించి ఓరు ఇల్లా చెపుతున్నారు నందికొండప్రాజెక్టు లోని హైదరాబాద్ వైపు కాల్వలు త్రవ్వటంకన్న మదరాసురాష్ట్రం గుంటూరుజిల్లా వైపున త్రవ్వటం తేలిక అని వ్యక్తమవుతున్నది నందికొండ దగ్గర కృష్ణకు ఎడమ వైపు హైదరాబాద్ జిల్లాలు కుడివైపున మదరాసు రాష్ట్రపు తెలుగుజిల్లాలు వున్నాయి ఈ రెండు ప్రక్కల బరిపూర్ణ పరిశీలన వల్ల ఎడమప్రక్కకన్న కుడిప్రక్కన కాల్వలు త్రవ్వటాని అతి యోగ్యమైన ప్రదేశంగ తేలింది అదీగాక హైదరాబాద్ వైపు త్రవ్వే కాల్వల వల్ల 28½ లక్షల యకరాలు సాగు అయితే గుంటూరు వైపున కూడ ఒక కాలవత్రవ్వితే దాని మూలంగ 40 లక్షల యకరాలు సాగుఅవుతాయి నల్లమలకొండల వెరయలగుండా ఈ కాలవ పెన్నాగుమీద పోయిశిలవరకు ఎత్తే సావకాశం వుంది ఈవిధంగ ఈ ప్రాజక్టును రెండుప్రభుత్వాలు కలిసి కడితే 70 లక్షల యకరాల బంగారం పండే పుష్టిగల నూగాటి భూములకు నీటివసతి కుగురుతుంది ఈవిధంగ చూస్తే దివంగత కృష్ణప్రాజక్టు అని ఈ పిలువబడే ఈ నందికొండ ప్రాజెక్టు శక్తిసామర్థ్యాలను లాభాలను ఎవరికి వు బుద్ధులతో లేకగ కొట్టివేయటం సాధ్యమైన పనికాదని అట్లా చేయటం దేశానికి తీరని అపకారము చేయటమే నని సుస్పష్టమౌతున్నట్లు ఈ విజ్ఞులు హెచ్చరిస్తున్నారు

అదీగాక కృష్ణానది తాలూకా లోయల్లో నివసిస్తున్న ప్రజల క్షేమాన్ని వాంఛించే వారున్ను, ఆ ప్రాంతాలయొక్క బహుముఖాభివృద్ధి కాంక్షించేవారున్ను ఎవరు ఈ ప్రాజెక్టును కాదనే సావకాశం ఇన్ని కారణాలవల్ల కనిపించటం లేదు ఈ అన్ని కారణాలవల్ల ఈ ప్రాజక్టుపట తగిన శ్రద్ధ చూపు దేశ సర్వాంగ కార్యక్రమంలో దాని యోగ్య ప్రాముఖ్యత ఇవ్వక తప్పదని వీరభిప్రాయ పడుతున్నారు

వోస్లా నివేదికను ప్రకటించాలి

మద్రాసు, నవంబరు 2 నందికొండ ప్రాజక్టుసంఘం కార్యదర్శి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఎం ఎల్ ఎ గారిలా ప్రకటిస్తున్నారు

"అనుకున్నంత అయింది మద్రాస్ ప్రభుత్వ పక్షపాతితంగా ఖోస్లానివేదిక బాహాటాలికమవడం జరిగింది

కృష్ణా గోదావరి జలాలను గురించి పునః పరిశీలనటానికి నిర్ణయం జరిగిందనిచెప్పారు కృష్ణా పెన్నారు ప్రాజెక్టులను ఎక్కువగా పెన్నా ప్రాజెక్టుకు ఎగువగా పెన్నా నీళ్ళు ఖోస్లాకమిటీచేత ఈ పరిశీలన జరిగినదని అనిపించడానికే ఈ పరిశీలన నిరయించడం జరిగింది

ఈ పరిశీలన అవసరం ఇంగులో గోదావరిగోదావరి నాలు ఎపయంకన్నా గోదావరిగోదావరి కృష్ణానది అందదనీ, కృష్ణ గోదావరిచేత దక్షిణాదిన కృష్ణా పెన్నారు ప్రాజెక్టుల తీరుకొరకు తీసుకొనబడిన ఎల్లాలన్నీ యింగ్లాండులోని యదార్థం అని యీ ప్రకటనచదివిన తెలుగువారికి నాకు అర్థమవుతున్నది

శ్రీ సంజీవరెడ్డి, శేషగిరిరావు ఎమ్ ఎల్ ఎ ప్రకారం ఇప్పటికి పట్టాభి రామారావు శ్రీ నాగన్నగౌడ్ గారులు కమిటీవారు అంటోయ ప్రజలు యివ్వబడతవని, అంటోళనపడ పనికేదని అంటున్నారు లంటరర్ ఎంగ్లోనుసీ ఇప్పుడీ ఎత్తుగ్రహంలో లీలగా కొట్టివేయటం సాధ్యమైన పనికాదని అట్లా చేయటం దేశానికి తీరని అపకారము చేయటమే నని సుస్పష్టమౌతున్నట్లు ఈ విజ్ఞులు హెచ్చరిస్తున్నారు

వంటకి ఖోస్లాకమిటీ నివేదిక ప్రకటం వలనవా [illegible] తీర్మానాలు చేసినట్లయితే, ఏ పరిశీలనయినా చేయవలసి వస్తుంది

ఖోస్లాకమిటీ నివేదికచ్చు కూడా అంతా హడావుడి అయింది అనవలసి వస్తుంది శ్రీ [illegible] రెడ్డిగారు చెప్పినట్లు అంగ్రులు [illegible] పనిమీద [illegible] వుంది [illegible] కలిసి ఏకంగా [illegible] వారికి [illegible] ప్రభుత్వం [illegible] తీసుకోవాలి [illegible] ప్రకటించుటలో సరిగా [illegible] అన్న [illegible] తీర్మానాలు సుంగుకర్తవ్యం [illegible] యుంచుకుందాం

కొత్తగూడెంలో 1300 మంది కాంగ్రెసు సభ్యులు

కొత్తగూడెం, అక్టోబరు 30 కొత్తగూడెంలో కాంగ్రెసు సభ్యుల సంఖ్య 1300కు పెరిగినట్లు కాంగ్రెసు కార్యదర్శి నాయిల లక్ష్మీనారాయణగారు చెప్పారు.

రాష్ట్రంలో చేనేతబట్టల అమ్మకానికి మార్గం

మిల్లుచీరలు, ధోవతులు దిగుమతి నిషేధించాలని సూచన

పాలకొల్లు, అక్టోబర్ 30 మద్రాసురాష్ట్ర చేనేతకాంగ్రెసు అధ్యక్షులు కొత్తపల్లి బలరాజుగారు, క్రితం మంగళవారం యిక్కడ జరిగిన స్థానిక చేనేతకాంగ్రెసు వార్షికసభలో ప్రసంగిస్తు ప్రస్తుతం భర్తీగాకుండా నిల్వపడుతున్న చేనేతవస్త్రాలు అమ్ముడుపోయేందుకు మిల్లు, మద్రాసురాష్ట్రంలోనూ, మిల్లుధోవతులు చీరలు దిగుమతి కాకుండా రాష్ట్రప్రభుత్వం నిషేధించాలని సూచించారు

చేనేత పరిశ్రమకు శాశ్వతరక్షణ నాధిగుంటకు జరిగే కృషులలో, చేనేత పనివారందరు చేనేత కాంగ్రెసును బలపర్చాలని బసవరాజు గారు విజ్ఞప్తి చేశారు

రాష్ట్ర చేనేతకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి ప్రగడ కోటయ్యగారు, 50, 100 కదుళ్లుగల చిన్నచిన్న బడుకయంత్రాలకు కనిపెట్టుటకు కేంద్రప్రభుత్వం, ఒక పరిశోధన సంస్థాన్ని నియమించాలని సూచించారు చేనేత సహకారసంఘాలు, యీ చిన్న యంత్రాలను కొనుక్కొని నిర్వహించే వీలుంటుందన్నారు

కుటీర పరిశ్రమలకు ఆర్థికసహాయం చేసే కార్పొరేషన్ యేర్పాటు చేయాలని, అఖిలభారత చేనేత సలహా సంఘంలో చేనేతకాంగ్రెసుకు ప్రాతినిధ్యం యివ్వాలని కోరుతూ తీర్మానాలు చేశారు

పాలకొల్లు చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి విక్రయ సంఘం వారు, 26 వ తేదీన, కొలిపు బసవరాజుగారి అధ్యక్షతన సమావేశమై, చేనేత పరిశ్రమకు, చీరలు, ధోవతుల ఉత్పత్తిని కేంద్రప్రభుత్వం యెగుమతి ఆలస్యంచేకుండా కేటాయించాలని కోరుతూ తీర్మానంచేశారు నూలు ధరలను 1942 సం॥ నాటిధరల స్థాయికి తగ్గించాలని కోరారు

బంగారం చోరీకి నమ్మించి మోసం

కడప కేసులో ముద్దాయికి సంవత్సరం కఠినశిక్ష

కడప, అక్టోబరు 30 నమ్మించి మోసంచేసి 3 తులాల బంగారం కాజేసిన నేరానికి ఒకనికిమ్మ ఒక సంవత్సరం కఠినశిక్ష విధింపబడ్డది ప్రానిక్యూషన్ కథనం ప్రకారం ఈ కేసు వివాదం ఇదీ చాకలి అక్కులు (1 వ ముద్దాయి) అనే అతను చాకలి సుబ్బిగాడు (2 వ ముద్దాయి) అనే వానితో కలిసి గత ఏప్రిల్ 29- సాయంత్రం చీకటి పడుతూండగా ఈ పూరిగోరి యాదగిరి సుబ్బారాయుడు వనల కొట్టుకువెళ్లాడు తన పేరు వక్కల కృష్ణారెడ్డి అనీ, తనది బెంగుళూరు అనీ చెప్పి, 3 తులాల బంగారం చేరం చేశాడు తర్వాత, తూకం సరిగా వుందో లేదో చక్కబోల్లో ఆ తూకం వేయించుకొస్తానని చెప్పి, 2 వ ముద్దాయిని అక్కడ కూర్చోపెట్టి, బంగారం పుచ్చుకొని చక్కబోయాడు తన పర్సూ, మరో పంచి 2 వ ముద్దాయి వద్ద వుంచాడు కాని ఎంతసేపటికీ అతను తిరిగి రావంగనవరకునికి అనుమానం కలిగి, అతను ఎవరు ఎమిటి అని 2 వ ముద్దాయిని అడగా అతనేమీ చెప్పలేదు పర్సు తీసి చూడగా అందులో తుక్కుకాగితాలుమాత్రం వున్నాయి దానిమీదట వస్తకరు 2-వ ముద్దాయిని పోలీసులకు అప్పచెప్పి, ఇద్దరినీ సాక్ష్యాలు చేశారు 1-వ ముద్దాయి దరిమిలాను జూన 6-వ బళ్ళారిలో పట్టబడ్డాడు మొదట ముద్దాయి తాను దొంగకాదనీ, ఆర్డర్సు, సంబీ తనవి కావనీకూడా అన్నాడు 2 వ ముద్దాయి మొదట ముద్దాయి అవకు అపరిచితుడనీ, బట్ట ఉతికినందుకుగాను తనకు అతను 1-12-0 ఇవ్వవలసివుండగా దాని కోసం అతినింటవల్లానీ చెప్పారు జిలాయున బుజ రామయ్యగారుయిన గారు కేసు విచారించి, మొదట ముద్దాయిగానే నిర్ధారించి శిక్షవిధించారు రెండవ ముద్దాయి చేరం చేశానని సంహార్పడంగా వున్నందున అతనిని వదిలివేశారు (స్వ వి)

బందరు హరిజనవాడలో పరన గ్రంథాలయము

బందరు, అక్టోబరు 28 బందరులోని వర్గెగూడెంలోని హరిజనవాడలో మొన్నరాత్రి నూతనముగా ఏర్పాటు చేసిన పరనమందిరము గ్రంథాలయమునకు ప్రారంభోత్సవము మునిసిపల్ కౌన్సిలరు, ఎన్నకోట వెంకటస్వామి నాయుడుగారి అధ్యక్షతన జరపబడెను ఆ కాలనీలోని హరిజనులు అగ్యక్షునికి వినతిపత్రము సమర్పించి, కుకబడిన జాతులకు వారు చేయుచున్న కృషికి కృతజ్ఞతి తెలిపారు అధ్యక్షుడు పుస్తకభాండాగారాభివృద్ధికి తగు సలహా మంజూరైనను, ఆరిక నిర్వాహకుల జరుగలేదని చెప్పి, రేడియో స్టీకరును తెప్పకుండా ఎర్పాటు చేయించెదనని వాగ్దానము చేసెకి గ్రంథాలయానికి దినపత్రికనకదానని, కొన్ని పుస్తకాలను ఇచ్చెదనని వాగ్దానము చేశారు. కృష్ణాజిల్లా సమాజవాది యువక సభ కార్యదర్శి చింతా ఆంజనేయులు గారు గ్రంథాలయం ద్వారా విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని హెచ్చరించారు ఈ గ్రంథాలయ స్థాపనకు అమోఘ కృషి చేసినట్టి విన్నకోట రామచంద్రరావుగారు నూతన గ్రంథాలయానికి తీరి ఒక రీడరవా, 300 పరన గ్రంథాలను యిచ్చారు యిట్టి గ్రంథాలయాలు పట్టణంలో స్థాపించుటకు పౌరులు ధన సహాయము చేయాలని విజ్ఞప్తి చేశారు శ్రీ పి ఘంటయ్యగారు కార్యదర్శిగా 9 మందికల కమిటీని గ్రంథాలయ నిర్వహణకు ఏర్పాటు చేయబడెను.

గుడివాడ మునిసిపల్ ఆఫీసు చోటు మార్పు

ఇంటి యజమాని దావా! కలెక్టరుకు విజ్ఞాపన

గుడివాడ, అక్టోబరు 30 ఈ పురపాలకసంఘ కార్యాలయమును తమ ఇంటినుంచి ఇంకొకచోటికి తరలించే యెడల నష్టపరిహారంగా తనకు రూ 1162/- లు ఇప్పించాలని కొండపల్లి బ్రహ్మానందరెడ్డిగారు స్థానిక మునసబు కోర్టులో దావా వేశారు అక్టోబరు 27 లోగా తమ ఇంటిని ఖాళీచేయకుండా తాత్కాలిక ఇంజంక్షన్‌కూడా కోరి, పొందారు పిటిషనులో ఈ దిగువ సంగతులు తెలిపారు పురపాలకసంఘం 1950 జూన్30వ చేసిన 369 నం తీర్మానానుసారం నెలకు రూ 140/- చొప్పున 8 సంవత్సరాలపాటు మా ఇల్లు అద్దెకు తీసుకొన్నారు ఈ గదులులో ఫలవ్యాంతి భవనం నిర్మించుకొంటే అందులోకి మారటానికి అభ్యంతరం వుండేకూడదని మాత్రం నిర్ణయించుకోవడమైంది కాని పురపాలకసంఘం ఈ 25 వ నోటీసుతో ఇంటిలోనికి మారడానికి తీర్మానించింది

పురపాలకసంఘ సమావేశం

25 వ తేదీన జరిగిన పురపాలకసంఘ అత్యవసర సమావేశంలో మరీగు కోటేశ్వరరావు, బొక్కా చలపతిరావుగార్లు కార్యాలయమును ప్రస్తుతం ఉన్నచోటినుంచి 11 వ వార్డులోని డా క్వాజా మహమ్మద్ ఉస్మాన్ గారి ఇంటికి మార్చాలని ప్రతిపాదించారు ఆ ఇంటికి అద్దె నెలకు రూ 200/-, ఆ ఇల్లు పట్టణానికి ఒక వెడగా వుండి, ప్రజలకు అందుబాటులోలేదనీ, పైగా ఆ పరిసరాలు అనారోగ్యకరమైనవనీ పోలాసి దేవయ్య, దారపు రెడ్డి వెంకటకృష్ణయ్యగార్లు మార్పుకు అభ

ఆయుర్వేది టానిక్ పేరుతో సారాయి

బొంబాయి పరిశోధన సంస్థలో సంఘటన

బొంబాయి, అక్టోబరు 31 ఆయుర్వేద టానిక్ అనే పేటి అంటించిన 300 సీసాలను - 90% సారాయి ఉన్న పేటిని బొంబాయి పోలీసులు నేటి సాయంత్రం కొలాబాలోని ఒక ఆయుర్వేద ఔషధోత్పత్తిశాలలో పట్టుకున్నారు అందులో పనిచేస్తున్న 10 మంది వ్యక్తులు అరెస్టు చేయబడ్డారు

ఈ వేళనే థోర్డు ప్రాంతంలో ఒక మందులదుకాణంలో విస్కీ, బ్రాందీ బుడ్డలనుకూడా పోలీసులు పట్టుకున్నారు

అంతర్జాతీయ బాంకు ఆదాయం

వాషింగ్టన్, అక్టోబరు 31 1952 సెప్టెంబరు 30 వ తేదీతో అంతమైన 8నెలలలోను అంతర్జాతీయ బాంకుకు 4,888,484 డాలర్ల నికరాదాయం వచ్చింది

సెప్టెంబరు 30 వ తేదీన అంతర్జాతీయ బాంకుకు 22,798,229 డాలర్ల రిజర్వువుంది

రేడియో

మంగళవారంనవంబర్ 4 వతేదీ

విజయవాడ

ఉ॥ 7 తెలుగువా॥ 7-15 మద్రాస్ (బి) వలె, 7-30 మద్రాస్ (ఎ) వలె, 8 ఆంగ్లమున వా॥

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు, 1 మద్రాసు (ఎ) వలె, 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2 మద్రాసు (బి) వలె, 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు, 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు

సా॥ 5-30 సి కె సరోజ (గాత్రం) 5-50 రాజా జగన్నాథదేవ్ వర్మ, వయోలిన్, 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం 6-15 సంగీత శిక్షణ, 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 గీతమంజరి (రి), 7-45 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా, 8 సి కె సరోజ 9 ఆంగ్లమున వా॥ 9-15 మాటల సొబగుసొంపులు (ఆంగ్ల ప్రసంగం)

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతం, 7-15 తమిళమున వా॥ 7-30 ఎ సుందరేశన్, 8 ఆంగ్లమున వా॥

మ॥ 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం), 1 మహిళా మండలి, 1-30 గీతమంజరి (రి) 1-40 హిందీలో వా॥ 1-50 గానమంజరి(రి), 2-0 తమిళమున వా॥ 2-10 మదరాసు (బి) వలె, 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు (తమిళం), 4-0 ప్రాథమిక పాఠశాలావిద్యార్థులకు (తమిళం) 4-30 పాశ్చాత్య సంగీతం (రి),

సా॥ 5-30 టి ఆర్ రత్నవేలు మొదలియార్ వయోలిన్, 6-0 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, 6-20 మాయవరం కె వి వేణుగోపాల అయ్యర్, 7-0 దీక్షితర్ పంచలింగస్థలకృతి, రుక్మిణీ రాజగోపాలన్ (రి) 7-15 తమిళమున వా॥ 7-30 పండిత్పోర్ గురై తంత్రం, 7-45 చిదంబరం జయరామ పిళ్ళై (గాత్రం), 9-0 ఆంగ్లమున వార్తలు, 9-15 హిందీపాఠము, 9-30 మదరాసు (బి)వలె, 10-0 వాద్యసంగీతము (రి),

మద్రాసు (బి)

ఉ॥ 7-0 తెలుగునవా॥7-15 ఉదయ గానము (రి), 7-30 మద్రాసు (ఎ) వలె,

మ॥ 12-0కార్మికుల కార్యక్రమం, 12-30 మాధ్యమికపాఠశాలా విద్యార్థులకు, 1-0 గీతమాలిక (రి), 1-30 ఆంగ్లమున వార్తలు, 1 40 గీతమంజరి (రి), 1-50 తెలుగున వార్తలు 2-0 పారంగ నిలయవిద్యార్థులకు, 2-15 ఉన్నతపాఠశాలా విద్యార్థులకు, 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు, 4-30 మదరాసు (ఎ) వలె,

సా॥ 5-30 మద్రాసు (ఎ) వలె, 6 20 సాయం సంగీతం (రి), 6 30 గ్రామస్థుల కార్యక్రమం, 7-0 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ప్రాచీన యుద్ధపద్ధతి (ప్రసంగం) 7-45 మద్రాసు (ఎ) వలె 9-15 చిత్రకళ (తమిళ వాటిక) 9-30 టి వి సుందరరాజన్ 10 మద్రాసు (ఎ) వలె

హైదరాబాదు

ఉ॥ 7 తెలుగున వార్తలు 7-15 భజన్ రాజమణి, 7-20 సి రాజ్ అహమ్మద్ ఖాన్ (గాత్రం) 7-35 భజన్ సర్వేశ్వరనే (రి) 8 ఆంగ్లమున వార్తలు 8 15 దాదాఫుజల్ సిరాజ్ అహమ్మద్ ఖాన్ 9 ఉస్తాదులో వా॥

మ॥ 12 30 గిలమా లిర్ (రి) 12 50 వహారాష్ట్రమున వార్తలు 1 ఫుజలీ(రి) 1 10 ఫుజలీ (రి) 1-15 రాగమాలిక (రి) 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 తెలుగు (రి) 1-50 తెలుగున వార్తలు

సా॥ 5-30 మహారాష్ట్రమున కార్యక్రమం 6 ఆంగ్లమున వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు 6-15 గ్రామసీమ ప్రకటనాట (వాటిక) గానవిఎల్ ఎక్ శాస్త్రి గతి వి ఎ పిల్లత్రిలు రసుందరి తెలుగున వార్తలు 7-15 శాస్త్రీయ సంగీతం 7-45 కన్నడమున వార్తల 8 ఉస్తాదులో వార్తలు 8-15 (రి) ప్రసంగం) 8-30 ఆవిష్కరణ (రి) 9 ఆంగ్ల వార్తలు 9-15 హిందీ వార్తలు 9-50 శాస్త్రీయ సంగీతం.

తూర్పుబెంగాల్ మైనారిటీల రక్షణ బాధ్యతను భారతప్రభుత్వం వహించాలి

అఖిలపక్షమైనారిటీ మహాసభలో నాయకుల ఉపన్యాసాలు

కలకత్తా, నవంబరు 1 పాకిస్తాన్‌లో అల్పసంఖ్యాకుల రక్షణ, ఇండో-పాకిస్తాన్ సంబంధాలూ వీటినిగూర్చి జన సంఘం అధ్వర్యంలో ఒక సభ, కమ్యూనిస్టుల అధ్వర్యంలో ఒకసభ కలకత్తాలో జరిగాయి

జనసంఘంవారి అధ్వర్యంలో అఖిల తూర్పు బెంగాలు మైనారిటీల మహాసభ జరిగింది కమ్యూనిస్టుల అధ్వర్యంలో ఇండోపాక్ స్నేహానుబంధ సాంస్కృతిక సభలు జరిగాయి మొదటిసభలో ప్రజా సోషలిస్టు పార్టీ నాయకులు పాల్గొన్నారు శ్రీమతి సుచేత కృపాలాని డా॥ రాంమనోహర్ లోహియా, డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీ ప్రభృతులు ఈ మహాసభలో ఉపన్యసించారు ఈసభ జయప్రదం కావాలని కోరుతూ రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్, ఆచార్య కృపాలానీ, ప్రొఫెసర్ కె టి షా, శ్రీ అశోక్ మెహతాలు సందేశాలు పంపారు

ఈ సభలో డా॥ ముఖర్జీ ఉపన్యసిస్తూ తూర్పుబెంగాలునుంచి హిందువులను గెంటివేయడమే పాకిస్తాన్ ఒక విధానంగా పెట్టుకొన్నదని ఇండియా ప్రభుత్వంవారిని రక్షిస్తానని హామీ ఇచ్చి, ఆ బాధ్యతనంతా స్వీకరిస్తేనే గాని, ఈ పరిస్థితి చక్కబడదని హెచ్చరించారు తూర్పుబెంగాలు హిందువులకు రక్షణను కల్పించలేని ప్రభుత్వంవున్నా ఒకటే, వూడినా ఒకటేనని కూడా ఆయన అన్నారు

డా॥ లోహియా తన ఉపన్యాసంలో పాకిస్తాన్ పట్ల ఇండియా అనుసరిస్తున్న విధానం ఆదినుంచీ తిత్తిర బిత్తిరగానే వున్నదని పాకిస్తాన్ మైనారిటీ పట్ల ప్రదర్శిస్తున్న ఈ వైఖరి ఆసియా చరిత్రకే అవమానం తెచ్చేదిగా వున్నదని స్పష్టం చేశారు ప్రభుత్వం ఇక ఈ విషయాన్ని గూర్చి గట్టి వైఖరిని వహించేటట్లు చేయవలసిన బాధ్యత ప్రజల మీద వున్నదని డా॥ లోహియా చెప్పారు

శ్రీరాం నారాయణ్ సింగ్ మాట్లాడుతూ పాకిస్తాన్ వంటి మతైక రాజ్యంలో ఇతర మతస్థులకు రక్షణ కల్పించడం కష్టమని, అందువల్ల ఈ విషయమై ప్రభుత్వం గట్టి వైఖరిని వహించేటట్లు ప్రజలు చూడాలని అన్నారు

కమ్యూనిస్టు సభలో సయ్యద్ బద్రుద్దోజా, సర్దార్ గురుబక్స్ సింగ్, ప్రొఫెసర్ నిర్మల భట్టాచార్య వీరు మాట్లాడారు ఇండో పాకిస్తాన్ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని, ఈ రెండు దేశాల మధ్య ఆర్థిక సాంస్కృతిక సంబంధాలను పెంచాలని, ప్యాస్‌పోర్టు పద్ధతిని రద్దు చేయాలని ఈ ఉపన్యాసకులు ఉపన్యసించారు శాంతి కోసం యుద్ధం చెయ్యాలని గూడా ఒక తీర్మానం ఈ సభలో విన్పించింది

దొంగతో పెనుగులాటలో మేడపై నుంచి పాటు

బొంబాయి పౌరుని దుర్మరణం

బొంబాయి, అక్టోబరు 31 బొంబాయి మధ్యప్రాంతంలో గ్రాంట్ రోడ్డులో నివసిస్తున్న ఒక పౌరుడు తన రెండవ అంతస్తు ఇంట్లో పోరుబడ్డ దొంగతో పెనుగులాడుతూ, పక్కనే తెరిచిఉన్న కిటికీలో నుంచి కిందికి పడిపోయి, తక్షణం మరణించాడు దొంగకూడా అతనితోపాటుగా కిందబడి, చాలా ప్రమాదస్థితిలో ఆస్పత్రిలో చేర్చబడ్డాడు

నవవైనా మీద బుద్ధిపూర్వక దుష్ప్రచారం

ఢిల్లీ సభలో నిరసన

న్యూఢిల్లీ, నవంబర్ 1 దేశంలో కొన్నివర్గాలవారు నవవైనా మీద కావాలని పని కట్టుకుని చేస్తున్న దుష్ప్రచారాన్ని నేడిక్కడ ఇండియా-చైనా మిత్రత్వ సంఘ ఆధ్వర్యాన జరిగిన సభలో ప్రముఖులు నిరసించారు

ప్లానింగ్ కమిషన్ సలహాసంఘ సభ్యుడు డా॥ వి కె ఆర్ వి రావు గారు ఆ దుష్ప్రచారాన్ని ఖండిస్తూ, ఇది ఏ అంతర్జాతీయ మురాలోనూ చేరకూడదని పండిత నెహ్రూ అనుసరిస్తున్న తటస్థధోరణపు పునాదుల మీదనే దెబ్బతీస్తున్నదని హెచ్చరించారు

ఇండియా కౌన్సిల్ ఆఫ్ వరల్డ్ ఎఫేర్స్ దూరప్రాచ్య నిపుణుడు వింధ్యప్రకాశ్ దత్, ప్రముఖ ఆర్థికవేత్త డాక్టరు బి యస్ గంగూలీగార్లు ఈ చర్చలో మాటలాడుతూ నవవైనా మీద చేయబడ్డ ఆరోపణలను గురించి చర్చించి వాటికి ఎదురు సవాళ్లు చెప్పారు

గోవధ నిషేధోద్యమం

రాజకీయఎత్తని ప్రధాని నెహ్రూ

నాగపూరు, అక్టోబరు 31 ఆర్ ఎస్ ఎస్ ప్రారంభించిన గోవధనిషేధోద్యమము కేవలము రాజకీయ ఎత్తని ప్రధాని పండిత నెహ్రూ నేడు యిక్కడ అన్నారు కాంగ్రెస్ ప్రచారకుల సభలో ఉపన్యసిస్తూ పంతుడు యిలా అన్నారు ఈ ఉద్యమానికి గోవధకు యెట సంబంధమూ లేదు, ఈ ఉద్యమం నడుపుతున్న వారు గతి ఎన్నికలలో జయించజాలకపోయారు ప్రజల ఆదరణకు యెట్లా పాత్రమవుతామా అని అప్పటినుండి వారు అలా చిస్తున్నారు ఇప్పుడు ఈ పద్ధతి అవలంబించారు ఈ ఉద్యమ ఆశయం నాకు సమ్మతమే కాని వివిధ రాష్ట్రీయ ప్రభుత్వాలు స్థానిక పరిస్థితులు సమరించి చర్యపుచ్చుకుంటే బాగుంటుందని నేను తలుస్తున్నాను"

శ్రీ కె సంతానంగారు

మదరాసు, నవంబరు 1 సింధ్య ప్రదేశ్ లెజిస్లేటు గవర్నరు శ్రీ కె సంతానం తిరుపతినుండి రేపు వెడుతూ నవంబరు 21 తేదీకి మదరాసు వస్తారు వారు నగరంలో మూడు రోజులవాటు వుండవచ్చును

గాంధిజీ కుటీరదర్శనం

సేవాగ్రాం, నవంబరు 1 నాగపూరునుంచి ఇక్కడికి వచ్చిన భారత ప్రధాని పండిత నెహ్రూ, ఇవాళ ఉదయం గాంధీమహాత్ముడుంటూ వచ్చిన కుటీరానికి వెళ్ళి చూచి వచ్చారు.

మద్రాసు ఆహారస్థితి సంతృప్తిగా ఉంది

మంత్రి ప్రకటన

కోయంబత్తూరు, అక్టోబరు 31 "1,25,000 టన్నుల మైలోను (ఎఱ్ఱజొన్నలు) కొనుగోలుధరకంటె తక్కువకు అమ్మడంవల్ల మద్రాసుప్రభుత్వానికి దాదాపు ఒకకోటి రూపాయలు నష్టం వచ్చింది ఈ నష్టంలో సగం భరించాల్సిందని మేము కేంద్రప్రభుత్వ ఆహారశాఖవారిని కోరాము" అని మద్రాసుప్రభుత్వ ఆహార ఆర్థికశాఖమంత్రి శ్రీ పి సుబ్రహ్మణ్యంగారు నేడు యిక్కడ ప్రకటించారు పటవారితో ప్రసంగిస్తూ 'ఈ విషయం కేంద్రప్రభుత్వ విచారణలో వున్నది ఈ కోర్కెను వారమన్నిస్తారని ఆశిస్తున్నాను' అని మంత్రి అన్నారు

సంతృప్తికరమైన ఆహార పరిస్థితి

'మద్రాసురాష్ట్ర ఆహార పరిస్థితి సంతృప్తికరంగా వున్నది ప్రభుత్వం వారివద్ద 2,80,000 టన్నుల ఆహార ధాన్యాలువున్నాయి దినిలో 2,30,000 టన్నులు బియ్యము, 50,000 టన్నులు గోధుమలు, 20 వేల టన్నులు మైలో అని మంత్రి అన్నారు

కవులుదారీ ఆర్డినెన్సును ఇతర జిల్లాలకుగూడ వర్తింపజేస్తారా? అని అడగ్గా ప్రస్తుతం యిట్టి సూచన యేదీ లేదని సుబ్రహ్మణ్యంగారు అన్నారు

నేటి సాయంత్రం నీలగిరి ఎక్స్‌ప్రెస్‌లో మంత్రి మద్రాసుకు బయలుదేరి వెళ్ళుతున్నారు

నిరుద్యోగ, నిరక్షరాస్యతల నివారణ: ప్రాతిపదికవిద్య ప్రయోజనం

సేవాగ్రాంలో గ్రామీణ విశ్వవిద్యాలయం ప్రారంభిస్తూ ప్రధానమంత్రి ఉద్ఘాటన

సేవాగ్రాం, నవంబరు 2 నయీ తాలీమ్ సిద్ధాంతాన్ని భారత ప్రభుత్వం ఆమోదించిందనీ, దేశ విద్యా విధానంలో దానికి తగ్గ ఎవ్వడానికి ప్రయత్నిస్తున్నదనీ ప్రధాన మంత్రి జవాహర్లాల్ నెహ్రూ ఇవ్వాళ ఇక్కడ అన్నారు

ప్రధాని మంత్రి నేడిక్కడ సేవాగ్రాం గ్రామీణ విశ్వవిద్యాలయానికి ప్రారంభోత్సవం జరిగాక తాలీమ్ సంఘ కృషిని ప్రయోగాత్మక దృష్ట్యా నే పరిశీలించి, దానివలన కలగగల ఫలితాలను నిర్ణయించాలని మన విద్యా విధానాన్నంతటినూ వెంటనే ప్రాతిపదిక విద్యా పద్ధతులననుసరించి రూపొందించడం, ప్రస్తుత ప్రపంచ శిథిలతులలో, మంచిదికాదు ఆర్థిక ఉపయోగాలపై ఆధారపడితే మన విద్యా విధానాలను త్వరగా తొలగించివేయడం అనేది ఎందర్భంలో మనం ఎళ్ళతిరిబడే వేచివుంచాలి కుంగుకు పోతేకాని పోవచ్చు ప్రాతిపదిక విద్య ఆర్థికభారం తీసుకుండానే విద్యారంగంలో ప్రగతి మార్గంలో ప్రయత్నించడం సుళువని చెప్పేంలో నిరక్షరాస్యులనూ, నిరుద్యోగులనూ తగించడానికి ఈ ప్రధానమైన సరియైన మార్గంలో సందేహం లేదు. మహాత్మాగాంధి వేసిన పునాదులు ఆయన శిష్యుల నిర్విరామ కృషివల్ల ఒకరూపంతాలుస్తున్నందుకు సంతోషంగా వుంది బిహార్ భూదాన్ తరహా సందేశంలో విజ్ఞాన శాస్త్రమునూ, అహింసనూ కలిపి మానవాభ్యుదయానికి చక్కగా కృషి చేయవచ్చునని మూలింగారు వారు ఎగైనమాట నెహ్రూ మనం అహింసను ఆచరణలో పెడుతూ, త్వరితగతిని గూర్చు పెరుగుతున్న ప్రపంచంతో సమంగా గమించ లేకపోతే అవాంతర ప్రయోజనం కుంటుపడుతుంది అని ప్రధాన మంత్రి అన్నారు

మొదట ఆయన, తెలిక్కడికి వచ్చి మూడేండ్లయిందన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి తెలిక్కడికి రాలేదనీ, సేవాగ్రాం వార్ధా వెళ్ళాలని ఒద్దికుట్టే తెలియాత్రి ప్రారంభించానని అన్నారు

అలిఘర్ విశ్వవిద్యాలయ ఉపకులపతి కు డాక్టర్ జాకీర్ హుసేన్ (ప్రధాన మంత్రి) ప్రారంభోత్సవం జరపవలసిందని కోరుతూ, ఈ గ్రామీణ విశ్వవిద్యాలయం మిగతా విశ్వవిద్యాలయాలకు మార్గదర్శకంగా వుండగలదన్నారు ఆశాదేవి ఆర్యనాయకం పెద్దలకు స్వాగతమిచ్చారు రాష్ట్రపతి, రాజకుమారి అమృతకౌర్, బిహార్ గవర్నర్ పంపిన శుభసందేశాలు చదివారు.

శాసనసభలో నిమ్నజాతుల రిజర్వేషన్ పొడిగింపు

మరి 10 సం॥ లు కావాలని హరిజనసేవకసభ కోరిక

నాగపూర్, నవంబర్ 1 భారత పార్లమెంటులోనూ రాష్ట్రశాసనసభల్లోనూ 10 సం॥ లపాటు నిమ్నజాతులకు స్థానాలను ప్రత్యేకిస్తూ భారత రాజ్యాంగంలో ఇచ్చిన పగువారూన్ని మరి 10 సం॥ లు పొడిగించాలని హరిజన సేవక మహాసభ నెడిక్కడ కోరింది మహాసభ బహిరంగ సమావేశానికి ప్రతిపాదించబడ్డ ఒక నివేదికలో ఈ కోరిక కోరబడ్డది

భారత రాజ్యాంగంలో 334 వ సూత్రం నిమ్నజాతులకు 10 సం॥ లపాటు ఈ ప్రత్యేక స్థానాల పదుపాయాన్ని ఇచ్చింది

హరిజనులకు ఆర్థిక వ్యాయం, సాంఘిక వికాసం, విద్యా సౌకర్యాలు, ఉద్యోగసౌకర్యాలను కలిగించటానికి తగిన చర్యలు తీసుకోవాలని ఈ నివేదిక కోరుతున్నది అందులో ఈ కిందిచర్యలు ప్రతిపాదించబడ్డవి

(1) 1948 సం॥ పు కనీసవేతనాల చట్టాన్ని వెంటనే అమలుజరపాలి

(2) రాష్ట్రాల్లోనూ, కేంద్రంలోనూ భూమి అమరికపు సంఘాలను నెలకొల్పి, వాటిద్వారా సాధ్యమైనంత ఎక్కువ భూమి వినియోగపడేట్లు చేయాలి

(3) ఈ సంఘాలకు భూమి వినియోగంమీద కంట్రోలు అధికారాన్నే కాక, భూమిని స్వాధీనపరచుకుని దానిని తిరిగిసంపిణీ చేసే అధికారాలను ఇవ్వాలి

(4) నిమ్నజాతులు నైతికంగాను, సంస్కారంలోనూ పైకెగాలటంకోసం సవర్ణులు అన్నిటిలోనూ కలుపుగోలుగాఉండి, పూజలు మొదలైన వాటికి ఆహ్వానించి, నిమ్నజాతులకు గల తిక్కువ వారమనుకునే తత్వాన్ని పోగొట్టాలి

(5) నిమ్నజాతులకు కులవృత్తులుగా వస్తున్న నేత, బుట్టలఅల్లిక, చెప్పులు కుట్టటం మొదలైన పరిశ్రమలను రాష్ట్ర ప్రభుత్వాలు సహాయపడి సహకారవ్యవస్థల ఏర్పరచాలి

(6) చిన్నపరిశ్రమల్లోఉన్న హరిజనులకు ఆర్థికసహాయంచేసే నిమిత్తం బీహార్ లోచేయబడ్డ పరిశ్రమలచట్టం వంటిది కేంద్రంలోనూ, రాష్ట్రాల్లోనూ చేయాలి

క్రీడారంగం

నేపనల్ టేబుల్ టెన్నిసు ఫైనల్స్‌లో జయంతో సంపత్తును ఎదుర్కోవాలి

ఇండోరు, నవంబరు 1 కె జయంత్ (బెంగాలు) డి పి, సంపత్ (బొంబాయి) గారిద్దరు, కె చంద్రోర్కర్, కె నాగరాజన్లను ఓడించిపుదుచేరి సింగిల్సులో ఫైనల్సులకు వచ్చారు క్రీడల ఫైనల్సులో మిస్ సుల్తానా గూల్ నాసికవాలతో ఆడుతుంది పిల్లవాండ్రి ఆటలో కె బెనర్జీ (బెంగాలు సురేంద్రపా) (హైదరాబాదు)ను ఓడించాడు

మిస్ బురాకోను నాసిక్‌వాలాను క్రీడల డబుల్సు ఫైనల్సులో మిస్ సుల్తానాను, మిస్, నలినిని ఓడించారు

పురుషుల డబుల్సు ఫైనల్సులో సంద్రాణ్, సోమయ్య, జయంత్, ఛండారీలతో ఆడవలసియున్నది

పాకిస్తాను - సెంట్రల్ జోను క్రికెటు ఆట

నాగపూరు, నవంబరు 1 నేడు ఆట ప్రారంభమయ్యేసరికి పాకిస్తాను రెండవ ఇన్నింగ్సులో 8 వికెట్లకు 18 పరుగులు వేసింది, సెంట్రలు జోను 271 పరుగులు తీసి పాకిస్తాను మొదటి ఇన్నింగ్సులో చేసిన 356 కు 85 పరుగులు వెనుకపడింది సెంట్రలుజోను కుస్తాపకాలి 73 పరుగులు తీశాడు వారికెప్టెను సి కనాయుడు 72 నిమిషాలు ఆడి 20 పరుగులు చేశాడు

వెస్ట్రన్ జోను జట్టుతో ఆట

అహమ్మదాబాదు, నవంబరు 1 వెస్ట్రన్ జోను జట్టు నవంబరు 4 వ తేదీన పాకిస్తాను జట్టుతో ఆడుతుంది వి ఎస్ హజారే కేప్టెనుగా ఉంటాడు

నేషనల్ ఫుట్‌బాల్

మద్రాసు బెంగాల్ ఆట డ్రా

బెంగుళూరు, నవంబరు 1 నేషనల్ ఛాంపియను షిప్పు ఫుట్‌బాల్ ఆటలో మద్రాసుకు బెంగాలు క్వార్టరు ఫైనల్సు పోటీ నేడు జరిగి డ్రా అయినది గంట అదనం ఆడించి ఎటూ తేలలేదు మద్రాసు జట్టు అతి ప్రతిభతో కూడిన ఆట ఆడారు

అంతర్జాతీయ కుస్తీపోటీలు

మద్రాసు, నవంబర్ 1 ఇవేళ ఇక్కడ జరుగుతున్న అంతర్జాతీయ కుస్తీపోటీలలో ఈవేళ మూడు పోటీలు జరిగినవి అందులో ముఖ్యమైన గవర్నర్ బీడీ కప్పుపోటీ భారతీయ దారా సింగుకూ, ఆస్ట్రేలియా చాంపియన్, జిగ్రియన్ కెట్టీ అయినవారి మధ్య ఫైనల్ పోటీకి జరిగింది. ఫౌల్ అనేది లేకుండా చాలా బాగా జరిగిన ఈ పోటీలో ఉభయులూ నొక్కసారి ఎదటివారిని దీన్ చేయటంవల్ల డ్రా అయింది తిరిగి రేపు వీరికి పోటీ జరుగుతుంది

ప్రధాన పోటీకిముందు పోలెండ్ జెర్జీ జిబిస్కో, పసిఫిక్ ప్రాంతి చాంపియన్ వాంగ్ బలీలా, మధ్యప్రాచ్య చాంపియన్, టర్కిష్ జాతి వస్తాదూ అయిన రిజాఅలీల మధ్య ఆస్ట్రేలియా ప్రతినిధి టైగర్ హోల్డెన్‌లకు కుస్తీపట్టారు వాంగ్ బలీ, జిబిస్కోలపోటీ కొంత వరకూ వినోదపద్ధతిలో నడిచినట్లు కనిపించింది బలీజిబిస్కోను రెండు సార్లు చిత్తుచేసి పోటీలో గెలిచాడు జిబిస్కో ఒక్కసారిమాత్రమే దీన్ చేశాడు

రిజాఅలీల మధ్య హోల్డెన్‌లపోటీ చాలా రౌద్రంగా జరిగింది హోల్డెన్ మొదటి నుంచీ ఫౌల్ చేస్తునే ఉన్నాడు ఈ పోటీలలో మొదటినుంచీ అతడిధోరణి ఇట్లాగే ఉన్నది అంపైర్ ఆగమని చెప్పినప్పటికీ కూడా వినకుండా అనేక సార్లు అతడు ఫౌల్ చేసి, రిజాఅలీకాలును బెణికిట్లుచేశాడు ఈ విలువూసుకుని అరుదు రెండుసార్లు అలీని దీన్ చేయకలిగాడుకాని, అలీ చేతూ దాన్ అతణ్ణి ఒకసారి దీన్ చేశారు కాని హోల్డెన్ అప్పటికే ఒకేపనిగా ఫౌల్ చేయటంవల్ల అంపైర్ అతణ్ణి అనర్హుడుగా ప్రకటించి, అలీకే జయించినట్లు ప్రకటించాడు అక్టోబర్ 25 వ తేదీనకూడా హోల్డెన్ దారాసింగుతో పోటీచేస్తున్నప్పుడు అనర్హుడుగా ప్రకటించబడ్డాడు

దారాసింగ్-ఫాన్ హెజీల పోటీ ఫౌల్ లేకుండా, లాఘవానికి ప్రాధాన్యతఇస్తూ చక్కగా జరిగింది దీనిలో దారా సింగ్ శాస్త్రీకన్నా కొంచం తిక్కువగా కనబడాడుకాని, లాఘవంవల్లనూ, ఒడుపువల్లనూ హెజీని దీటుగా ఉన్నాడు నొక్కసారి ఒకరినొకరు దీన్ చేసుకోటంవల్ల 'డ్రా' అయింది

ఒక్కొక్కపోటీ 6 రౌండ్లు రౌండు 7 నిమిషాలు కుస్తీ అమెరికన్ స్టైలులో జరిగింది హెజీ దారా సింగ్‌లపోటీ ఫౌల్ చాంపియన్ షిప్‌పోటీ అని చెప్పబడింది మద్రాసు టీడీ పారిశ్రామిక ప్రముఖుడు నవాబ్ జగర్ 'వర్నర్ టీడీ' కిప్పను బహూకరించాడు ఇది కాకుండ అలీ చివరి 6 వేల రూపాయల బహుమతికూడా ఏర్పాటుచేయబడ్డది.

పత్రికారచయితలు ట్రేడ్ యూనియన్లు ఏర్పరచుకోవాలి

కోటంరాజు రామారావుగారి ఉద్బోధ

పాట్నా, నవంబర్ 1 దేశంలో ఉన్న పత్రికారచయితలు ట్రేడ్ యూనియన్ల పద్ధతిలో సంఘాలు ఏర్పాటు చేసుకోవాలని భారత పార్లమెంటు సభ్యుడూ, ప్రముఖ పత్రికా సంపాదకుడూ అయిన కోటంరాజు రామారావుగారు నేడిక్కడ ఉద్బోధించారు

"వార్తాపత్రికల నిర్వహణ ఒక పరిశ్రమ అయినది అందువల్ల అందులో పనిచేసేవారు ట్రేడ్ యూనియన్ పద్ధతిని అనుసరించటం మన్నది తప్పనిసరి అంతేకాదు దీనికి మరొక కారణంకూడా ఉన్నది పత్రికా యజమానులంతా అఖిల భారత వార్తాపత్రికా సంపాదక మహాసభ నేడు తోనూ, ఇండియన్, ఈస్టర్న్ న్యూస్ పేపర్ సొసైటీ పేరుతోనూ సంఘాలు ఏర్పాటు చేసుకున్నారు కాబట్టి పత్రికల్లో పని చేసే రచయితలు కూడా సంఘాలు ఏర్పాటు చేసుకోవాలి ఈ రెండు కారణాలేకాక మరొకటికూడా ఉన్నది పత్రికల యజమానులు రచయితల పరిస్థితిని అభివృద్ధి చేయటానికి దాదాపుగా ఏమీ చేయకపోవడమే మూడవ కారణం

పత్రికా విచారణ సంఘం సమస్యలను పరిగా అర్థం చేసుకునేందుకు రచయితలు తొడ్పడి, వారికి తగినసిఫార్సులు చేయాలి

రచయితలకు తరగతులవారీగా జీతాలను నిర్ణయించాలి జీవనవ్యయం 4 రెట్లు పెరిగిందని గ్రహించాలి అసలు పత్రికలలో కరువు భత్యాన్నైతే చెల్లించాలని గాడ్గిల్ కమిటీచేసిన సూచన ప్రస్తుత పరిస్థితిలో ఎంతో యుక్తంగాఉన్నది

పత్రికా స్వాతంత్ర్యం సమస్య ఒకటి ఉన్నది పత్రికలను ధనవంతులే నడుపుతున్నారు కాబట్టి పత్రికా స్వాతంత్ర్యమంటే పత్రికలను నడపకలిగిన ధనికులకు స్వేచ్ఛ అనేనా? ధనంలేనివారికి అభిప్రాయ ప్రకటనకు అవకాశం లేకుండా ఉన్నది

దేశంలో పత్రికలధోరణిలోవచ్చిన మార్పులు ఈ సమస్యను మరింత క్లిష్టం చేసినవి ఈ విషయమై అఖిల భారత పత్రికాసంపాదక మహాసభలో ప్రధాని నెహ్రూ వెల్లడించిన అభిప్రాయాలకు మనం పునరుద్ఘాటిస్తున్నాము" అని ఆయన ప్రథమ బీహార్ రాష్ట్రపత్రికారచయితల సంఘసమావేశానికి అధ్యక్షతవహిస్తూ వివరించారు

హైద్రరాబాదుకు కాంగ్రెసుకార్యదర్శిరాక

హైదరాబాదు, అక్టోబర్ 31 కాంగ్రెసు కార్యదర్శి బల్వంతిరావు మెహతాగారు బొంబాయినుంచి విమానంలో ఇవాళ ఇక్కడికి వచ్చారు ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు స్వామి రామానంద తీర్థగారూ, కార్యదర్శులు బకరాలీమీర్జా, ప్రాణేశాచారిగార్లూ, ఆర్థిక మంత్రి మేహోత్రేగారూ విమానాశ్రయంలో ఆయనకు యథావిధిగా స్వాగతమిచ్చారు

బల్వంతిరావుగారు ఇక్కడ మూడు రోజులుంటారు ఈమూడురోజుల్లోను ఆయన యిక్కడి కాంగ్రెసుసంఘ వ్యవహారాలూ, గోల్కొండలో కాంగ్రెసు మహాసభకై జరుగుతున్న ఏర్పాట్లూ, శాసనసభలో కాంగ్రెసుకు మెజారిటీఉండికూడా డెప్యూటీస్పీకరు ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థియైన శ్రీనివాసరావు ఎస్కేకర్ గారు ఓడిపోవడానికిగల కారణాలు పరిశీలిస్తారు

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి స్కీముల వ్యాప్తి విధానం

మదరాసు, నవంబరు 1 విద్యుచ్ఛక్తి వ్యాపకస్కీముల విషయంలో ప్రాధాన్యక్రమము నిరయించు సందర్భమున మూలంగా ఈ క్రింది షరతులను పాటించాలని స్థానిసంఘువారి శిఫార్సులను మదరాసు ప్రభుత్వం ఆమోదించింది

మదరాసు మంత్రివర్గసమావేశము ఇవ్వాళ ఉదయం 10 గంటలనుండి 2-30 ల వరకు జరిగింది ముఖ్యమంత్రి శ్రీ సి రాజగోపాలాచారి గారు అధ్యక్షతవహించారు

ప్రభుత్వం ఆమోదించిన శిఫార్సులనుసరించి (1) స్థానికసహాయప్రసక్తి లేకుండా విధిగా అమలు జరుగవలసిన అన్ని స్కీములకుముందు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది (2) గుంజాగా చేయబడిన ఇతరస్కీములకు స్థానికులు పెటు॥ పెట్టవచ్చును నిర్మాణము కావలసినంత స్థానిక పెట్టుబడిలభించే స్కీములకు తరువాత ప్రాధాన్యం ఇవ్వబడుతుంది కావలసిన దానికంటె తక్కువ స్థానికసహాయం లభించిన స్కీములకు ఆర్థిక సౌకర్యములగల స్కీము నిర్వహణకు అయ్యే ఖర్చులో స్థానికంగా లభించే సహాయ ప్రమాణము ననుసరించి ముందుపరుకలు నిరయించి చేర్చబడ్డ

(3) ప్రజలు ఇచ్చు అడ్వాన్సులకు ప్రభుత్వం సాలుకు నూటికి రు 3 ల చొప్పున వడ్డీ చెల్లిస్తుంది

Edited Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, Madras.

అంతర్జాతీయ శిశుక్షేమ నిధినుండి హైదరాబాదుకు వచ్చే మొత్తం

(ఆంధ్రపత్రిక ఎక్స్‌ప్రెస్)

న్యూఢిల్లీ, అక్టోబరు 31 కార్యదర్శి జ్ఞానమతి అంతర్జాతీయ గ్రామీణ శిశుక్షేమ నిధి ఇంతవరకు ఇండియాకు